విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శనివారం 20 సెప్టెంబరు 2025 | 8 పేజీలు

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

- వైద్య విద్య ప్రైవేటీకరణ అపాలి
- జీవో నెం.77 రద్దు చేయాలి
- ఏఐఎస్ఎఫ్ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ రఘువీర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కూటమి ప్రభుత్వం ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ రఘువీర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, ఎన్నికలలో విద్యార్థులకు, విద్యారంగానికి ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో చర్చించి వాటి పరిష్కారం కోసం మార్గం చూపాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక హిమానీ సెంటర్, గాంధీ బొమ్మ వద్ద ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యశ్వంత్ రఘువీర్ మాట్లాడుతూ మన ప్రభుత్వం అధికారం లోకి వస్తే 100 రోజుల్లో విద్యార్థుల కష్టాలు తీరుస్తాం.. విద్యార్థులకు ఏ కష్టాలు కూడా ఉండవు వారికి అండగా నేనుంటానని హామీ ఇచ్చిన మంత్రి నారా లోకేష్ అవి అమలు పరచకుండా రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్నారని మండిపడ్డారు. సూపర్ హిట్ సూపర్ పాలన అంటూ సంబరాలు చేసుకుంటున్నారు. కానీ విద్యార్థుల కష్టాలు తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేయక గత అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసిన రూ.600 కోట్లు కేవలం పేపర్ ప్రకటనకే పరిమితమైంది తప్ప ఏ ఒక విద్యార్థి ఖాతాలో జమ కాలేదని మండిపడ్డారు. వైద్య విద్యను ప్రైవేటీకరణ మిగతా 2లో

- అసెంబ్లీలో విద్యారంగ సమస్యలపై చర్చించాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయికుమార్

విశాలాంధ్ర-విజయవాడ: పెండింగ్లో ఉన్న రూ 6,400 కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సాయికుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలు ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ధర్నా చౌక్ నందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీపీపీ పేరుతో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కార్పొరేట్లకు అప్పచెబుతున్నారని, దీనివలన పేద మధ్యతరగతి విద్యార్థులకు అవకాశం లేకుండా డబ్బున్నవారే వైద్య విద్యను అభ్యసించే పరిస్థితికి ఈ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని మండిపడ్డారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన మాటను మర్చిపోయినట్టున్నారని అన్నారు. అధికారంలో రాగానే వంద రోజుల్లోనే జీవో 107, 108 రద్దు చేసి ఈ 17 మెడికల్ కళాశాలలో ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తామన్నారని, కానీ ఇప్పుడు కళాశాలలనే అమ్మకానికి తెర లేపుతున్నారని విమర్శించారు. విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు కళాశాలలకు వెళ్లి సర్టిఫికెట్లు అడుగుతుంటే.. మీరు ఫీజులు కడితేనే ఇస్తామని ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్, ప్రొఫెసర్, టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో విద్యార్థుల సమస్యలను పరిష్కారానికి, మరీ ముఖ్యంగా 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించే లాగా చర్చించి ఆమోదం పలకాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తుందని తెలిపారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధిక్ బాబు, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కార్తీక్, సుబ్రహ్మణ్యం, యశ్వంత్ పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర-మాచర్ల : పట్టణంలో శనివారం జరగనున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాకకు ఏర్పాట్లను పర్యవేక్షించారు. మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్, జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, జిల్లా ఎస్పీ కృష్ణారావు, ఇతర రాష్ట్ర, జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సాగర్ రోడ్‌లోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో హెలిప్యాడ్, అనంతరం హైవే రోడ్డు పక్కన ఐటీఐ కళాశాల ప్రాంగణంలో ప్రజావేదిక, అనంతరం క్యాడర్ మీటింగ్ నిర్వహించే సభ ప్రాంగణంతో పాటు యాదవ బజారులో పార్టీ కార్యకర్తను సీఎం కలిసేలా ఏర్పాట్లను పరిశీలించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలు, కార్యకర్తలకు అన్ని ఏర్పాట్లను చూసుకోవాలని ఎమ్మెల్యే జూలకంటి సూచనలు చేశారు.

డయేరియా బాధితులకు న్యాయం చేయండి 3లో

పారిశుధ్య కార్మికులకు రవాణా సౌకర్యం కల్పించాలి 8లో

ఏఐటీయూసీ మహాసభలను
జయప్రదం చేయాలి: తాతయ్య

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : అక్టోబర్ 4వ తేదీన గుడివాడ మహానగరంలో జరుగబోవు 24వ కృష్ణా జిల్లా ఏఐటీయూసీ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ ఏ.తాతయ్య పిలుపునిచ్చారు. మచిలీపట్నంలోని సైంటిఫిక్ ఆడిటోరియంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ దానిని ప్రభుత్వ పరంగానే కొనసాగించాలని అన్నారు. ఈ మహాసభలకు ప్రైవేట్ విద్యాసంస్థలు, ముఠా కార్మికులు, ఆటో కార్మికులు, మిగతా 2 లో

22 గంటలు దుర్గమ్మ దర్శనం

దసరా ఉత్సవాల్లో ప్రత్యేకం ఏర్పాట్లపై మంత్రుల సమీక్ష

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ ఇంద్రకీలాద్రిపై మరో రెండు రోజుల్లో దసరా ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. దసరా ఉత్సవాల ఏర్పాట్లపై దేవాదాయశాఖ ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి, హోంమంత్రి అనిత, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పార్థసారథి, కొల్లు రవీంద్ర, ఇతర ఉన్నతాధికారులతో కలిసి శుక్రవారం సాయంత్రం మోడల్ గెస్ట్ హౌస్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ మూలా నక్షత్రం, విజయ దశమి రోజుల్లో భక్తుల కోసం దర్శన సమయాన్ని 22గంటలకు పెంచాలని నిర్ణయించామన్నారు. టికెట్ల తగ్గింపు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, మూలా నక్షత్రం, విజయ దశమి రోజుల్లో టికెట్లు లేకుండా భక్తులకు దర్శనం కలిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఉచిత లడ్డూ ప్రసాదం పంపిణీ చేస్తామన్నారు. దసరా ఉత్సవాల్లో పంచ హారతి కేవలం అమ్మవారికి మాత్రమే సమర్పిస్తామన్నారు ఈ హారతిలో ప్రముఖులకు ప్రత్యేక దర్శనాలు ఉండవన్నారు. వీఐపీ దర్శనాలకు సమయం కేటాయించామన్నారు. ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు, మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు వీఐపీ దర్శనాలకు అనుమతి ఉంటుందన్నారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక దర్శనానికి మధ్యాహ్నం 3గంటల నుంచి 4గంటల వరకు సమయాన్ని కేటాయించామన్నారు. దసరా ఉత్సవాల్లో అంతరాలయ దర్శనాలు పూర్తిగా రద్దు చేశామన్నారు. అంతేకాకుండా రూ.500 టికెట్లు కూడా రద్దు చేశారని తెలిపారు. భక్తుల కోసం 400 పైగా తాత్కాలిక మరుగు దొడ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలిపారు. పారిశుధ్య పనుల కోసం 673 మంది కార్మికులు, 30 నుంచి 40 వాహనాలు, 10 బస్సులు, 40 ట్రాక్టర్లను వినియోగిస్తామన్నారు. మంచినీటి సరఫరా దాదాపు 30 లక్షల ఉచిత మంచినీటీ సీసాలను భక్తులకు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సాంకేతికత వినియోగం పై భక్తుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఐవీఆర్ఎస్, రద్దీని నియంత్రించేందుకు డ్రోన్‌ల వినియోగం వంటి సాంకేతికతను ఉపయోగించాలని నిర్ణయించామన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్‌రావు, బొండా ఉమామహేశ్వరరావు, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పడిందని పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే పద్ధతులలో పిపిపి విధానం తీసుకువచ్చి పేద మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను అందరిని ద్రాక్షలుగా ప్రైవేట్ పరం చేస్తా ఉందని మండిపడ్డారు. యువగళం పాదయాత్రలో ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తన సొంత మంగళగిరి నియోజకవర్గంలో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీను అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ ఆన్లైన్ విధానాన్ని రద్దు చేసి ఆఫ్లైన్‌లో నిర్వహించాలని అది కూడా ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి నెలలో పూర్తి అయితే సెప్టెంబర్ లో నోటిఫికేషన్ ఇస్తే ఏ విద్యార్థి డిగ్రీ చేరుతారు అని ప్రశ్నించారు. సకాలంలో డిగ్రీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల రాజకీయ వైపు వెళ్లకూడదని దురుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థి సంఘాల నాయకులను విద్యాసంస్థల్లో ప్రవేశ కుండా తీసుకువచ్చిన ఉత్తర్వులు దేనికి సంకేతం అని మండిపడ్డారు. మీరు విద్యార్థులుగా ఉన్నప్పుడు విద్యార్థులు ఉద్యమంలో పాల్గొనలేదా విద్యార్థులను కలవలేదా.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థులతో మాట్లాడలేదా విద్యార్థి సంఘాలను కలపలేదా అని ప్రశ్నించారు. తక్షణమే ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే వాటి పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చి సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అమర్నాథ్, నగర కార్యదర్శి ప్రణీత్, నగర నాయకులు అజయ్, సాయి గణేష్, రాహుల్, వెంకట్, కుమార్, సి.ఎచ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ మహాసభలను జయప్రదం చేయాలి

మున్సిపల్ కార్మికులు, ఆర్టీసీ కార్మికులు, రెవెన్యూ, అంగన్‌వాడి వివిధ ప్రైవేట్ సంస్థల్లో ఔట్‌సోర్సర్లుగా పనిచేస్తున్న కార్మికులందరూ భారీగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు లింగం ఫిలిప్పు, కృష్ణాజిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి దడ్డాల ప్రసాద్, మచిలీపట్నం నియోజకవర్గం ఏఐటీయూసీ నాయకులు ఒంటిపులి లక్ష్మణరావు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు గూడపాటి ప్రకాష్ పాల్గొన్నారు.

భూములపై నివేదిక సమర్పించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: భూములపై ముఖ్యంగా మంగళగిరి నియోజకవర్గంలో భూములపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. ప్రతిపాదిత ప్రాజెక్టులకు, కొత్త ప్రాజెక్టులకు అవకాశాలు ఉన్నాయని అందుకుగాను ప్రభుత్వ, ప్రైవేట్ భూములు, దేవాదాయ, వక్ఫ్ భూములు, ఆక్రమణలకు గురైన భూములు, అభ్యంతరాలు కలిగిన భూములు తదితర భూములపై నివేదిక అందజేయాలన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. టిడ్కో నిర్మిస్తున్న గృహాలు, టిడ్కోకు ఇంకా అవసరం మేరకు కేటాయింపుకు, సి.ఆర్.డి.ఏ కు ప్రతిపాదిత రైల్వే లైన్ వంటి అంశాలను విశ్లేషించాలని సూచించారు. మంగళగిరి రహదారి భూముల వివరాలను కూడా పొందుపరచాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సిన్హా, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి.నాగ సాయి కుమార్, టిడ్కో పర్యవేక్షక ఇంజనీర్ ఉమా శంకర శాస్త్రి, మంగళగిరి నగరపాలక సంస్థ అధికారులు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

సాహితీ సేద్యం చేసిన తాతాజీ

విశాలాంధ్ర-తెనాలి : సామాజిక చైతన్యానికి అక్షరాన్ని ఆయుధంగా మలచిన మహోన్నత వ్యక్తి ప్రసారమాధ్యమాలలో కీలకమైన పత్రిక, చలనచిత్ర రంగాల ద్వారా సాహితీ సేద్యం చేసిన ఘనుడు తాపీ ధర్మారావు (తాతాజీ) అని వక్తలు ఆయనకు నివాళులర్పించారు. తెనాలి గాంధీనగర్ ఇస్కఫ్ సమావేశ హాలులో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమరకళాకారుల సంస్మరణలో భాగంగా తాపీ ధర్మారావు జయంతి సభ శుక్రవారం జరిగింది. సభకు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బొల్లిముంత కృష్ణ అధ్యక్షత వహించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత మునిపల్లి వెంకటరఘునాథరావు మాట్లాడుతూ వ్యవహారిక భాషోద్యమవాది అధ్యయనకారుడు సంపాదకుడు చరిత్రకారుడు సినీ రచయిత ఇలా విభిన్న కోణాలలో సమాజ సేవ చేసిన కమ్యూనిస్టు రచయిత తాపీ ధర్మారావు (తాతాజీ) అన్నారు. తాపీ వారు రాసిన రచనలు, పుస్తకాలు పరిశోధనాత్మక గ్రంధాలుగా నిలిచిపోయాయని చెప్పారు. ఆయన అనేక పత్రికలకు సంపాదకత్వం వహించి పత్రికారంగానికి విశిష్ట సేవలందించారన్నారు. ఆయన రాసిన రాళ్ళు ర్రప్పలు, విధివిలాసం, పెళ్ళి దాని పుట్టుపూర్వోత్తరాలు, హృదయోల్లాసం, ఇనుపకట్టడాలు తదితర సాహిత్యం నేటికి చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. తాపీ ధర్మారావు ప్రగతిపథాన పయనించిన "మహామనీషి" అని శ్రద్ధాంజలి ఘటించారు. అరసం తెనాలి అధ్యక్షుడు కనపర్తి బెనహర్ మాట్లాడుతూ ఎందరో సుశిక్షితులైన స్ఫూర్తిదాయకమైన పాత్రికేయులను పరిచయం చేసిన ఘనత తాపీవారిదేనన్నారు. తెలుగులో పాపులర్ జర్నలిజానికి పునాదులు వేసి కొత్త శీర్షికలకు సామాజిక సంపాదకీయాలకు నాంది పలికినవారు తాతాజీ అన్నారు. విశాలాంధ్ర దినపత్రిక వ్యవస్థాపకుల్లో తాతాజీ ప్రముఖపాత్ర వహించారన్నారు. తెలుగు పత్రికా సంపాదకుల మహా సభను తన అధ్యక్షతన నిర్వహించారని చెప్పారు. ఎన్నో సామాజిక ఉద్యమ స్ఫూర్తి రగిల్చే గేయాలు రాశారన్నారు. సాహితీవేత్తగా ఉపాధ్యాయునిగా చరిత్రపరిశోధకునిగా ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా ఉంటాయన్నారు. రచయిత, ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లక్కరాజు లక్ష్మణరావు మాట్లాడుతూ తాపీ వారు ఎన్నో సినిమాలు రచనలు చేశారని ప్రత్యాట సినిమాలు పల్లెటూరిపిల్ల, మాలపల్లి, రైతుబిడ్డ, కీలుగుర్రం, చెంచులక్ష్మి, రోజులుమారాయి, ఎమ్మెల్యే, మా గోపి, పెద్దరికాలు, ద్రోహి చిత్రాలకు రచనలు చేశారని చెప్పారు. అధ్యక్షత వహించిన కృష్ణ మాట్లాడుతూ జీవితాంతం భారత కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా అన్ని కార్యక్రమాల్లో పాల్గొన్నారన్నారు. ఆంధ్రరాష్ట్రంలో కమ్యూనిస్టు ఉద్యమం తాతాజీకి రుణపడిందని, భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి చండ్ర రాజేశ్వరరావు పదే పదే చెప్పేవారన్నారు. తెలుగునాట ప్రజా అభ్యుదయ ఉద్యమాలు నిర్బంధ కాండకు గురైనప్పుడు పత్రిక ద్వారా ధైర్య స్థైరాలు ఇచ్చిన ధీరులు తాపీ ధర్మారావు అని ఆయన తెలుగు జాతికి చిరస్మరణీయులని చెప్పారు. ఇస్కఫ్ నాయ కురాలు శ్రీదేవి మాట్లాడుతూ ఎంతో ఉదారమైన తాతాజీ జయంతి జరుపుకోవడం అభినందనీయ మన్నారు. సిపిఐ తెనాలి నియోజకవర్గ సహాయ కార్యదర్శి తుంగ బాలస్వామి మాట్లాడుతూ అభ్యు దయ రచయితల సంఘం వ్యవస్థాపకుల్లో ఒకరని విశాలాంధ్ర దినపత్రిక పేపరులో ప్రముఖ పాత్ర వహించారని చెప్పారు. సభా ప్రారంభంలో తాపీ ధర్మారావు చిత్రపటానికి రచయితలు, సాహితీ వేత్తలు, కళాకారులు పూలతో శ్రద్ధాంజలి ఘటించారు.

ఘనంగా జవ్వాది జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మంగళగిరి : పెద్దవడ్లపూడి గ్రామంలోని మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ జన్మదిన పురస్కరించుకొని జేజేసీ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం శివాలయం, పెద్ద బావి సెంటర్ల వద్దా బాణాసంచా కాల్పుల మధ్య కేక్ కటింగ్ చేసి, స్వీట్లను పంపిణీ చేశారు. జన్మదిన వేడుకలను ఉత్సాహభరితంగా జేజేసీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జవ్వాది కిరణ్ చంద్ ఎల్లప్పుడూ గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ సేవా దృక్పథంతో ముందుకు కొనసాగుతున్నారని కొనియాడారు. టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, మాదాల రమేష్ బాబు, కొడవలి ఆనంద్, మొద్దుకూరి రమేష్ బాబు, జాలాది సందీప్, కంచర్ల భద్రి ప్రసాదరావు, మీనుగుల వెంకటేష్, గుడిమెట్ల మరియదాసు, షేక్ బాజీ వలి, కట్టారి సాంబయ్య, కొండూరు నరేంద్ర, రాజశేఖర్, పవన్, కట్టా దుర్గారావు, షేక్ నేపాల్, కొప్పాక ఓంకార్, శ్రీమన్నారాయణ, గుడిమెట్ల ఎల్లయ్య, మొఘల్ లాలా బేగ్, గడ్డిపాటి సాంబశివరావు, అడపా వెంకటేష్, ఎండి అస్లాం, సాయి, రవీంద్ర, ఆదిత్య, షేక్ నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

స్వశక్తి వనరులపై శిక్షణ

విశాలాంధ్ర-యద్లపాడు : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఓన్ సోర్స్ రెవెన్యూ(ఓఎస్ఆర్)పై రెండు రోజుల శిక్షణా కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు. గ్రామ పంచాయతీలు ఆర్థిక వనరులు పెంపొందించుకొను విషయమై అవగాహన కల్పించారు. ఇంటి పన్నులు, నీటి పన్నులు, లైసెన్స్ ఫీజులు, వేలం పాటలు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి అద్దెకు ఇచ్చుట తదితర విధానాలపై ట్రైనింగ్‌ను మండలంలోని పంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో హేమలతాదేవి, పంచాయతీ రాజ్ ఏఈ బాల కుమార్ పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

నేను, జాకీర్ హుస్సేన్ షేక్, తండ్రి: అల్లాభక్షు షేక్, నివాసం: ఫ్లాట్ నెం.301, శ్రీదేవి హోమ్స్, రాఘవేంద్ర నగర్, 2వ లైను, స్పైసి హబ్ రెస్టారెంట్ ప్రక్కన, పెదపలకలూరు, గుంటూరు-522005, గుంటూరు జిల్లా, ఎ.పి., తెలియజేయునది ఏమనగా మా ఇంటి నుండి పెదపలకలూరు సెంటర్‌కు జిరాక్స్ కోసం వెళ్ళుచుండగా నా పాస్‌పోర్టు నెం. J5093023 పోయినది, సదరు పాస్‌పోర్టు ఎంత వెతికిననూ దొరకలేదు, ఎవ్వరికైననూ దొరికినచో దయచేసి పై చిరునామా నందు లేదా ఈ క్రింది నెంబరుకు తెలుపగలరు.

9618066334

నీరు కలుషితంతోనే డయేరియా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నగరంలో గత వారం రోజులుగా కలుషితమైన నీరు తాగటం వలనే డయేరియా రోగులు పెరుగుతున్నారని రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఒరుగంటి నారాయణరెడ్డి, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి, జనవిజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు ప్రొఫెసర్ టీవీ రత్న రావు, బీసీ మహా జనసభ అధ్యక్షులు ఉగ్గం సాంబ శివరావు స్పష్టంచేశారు. శుక్రవారం రేట్ పేయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారు డయేరియా రోగులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పాత గుంటూరు, శ్రీనగర్, బొంగరాల బీడు, డొంక రోడ్డు లాంటి ప్రాంతాల నుండి అత్యధికులు వాంతులు, విరోచనాలతో బాధపడుతున్నారని, కలుషితమైన నీరు తాగడమే ప్రధాన కారణమని తెలిపారు. సీఎం చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గతంలో షాపూర్జి పల్లంజీ సంస్థకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం 500 కోట్లు కేటాయించారని, ఆ సంస్థ 45 మందికి సబ్ కాంట్రాక్ట్ ఇచ్చి మధ్యలోనే పని ఆపేసిందన్నారు. తత్ఫలితంగా నేడు మురికినీరు మంచినీళ్ళ పైపుల్లోకి ప్రవేశించడం వలన వాటిని వినియోగించిన పేదలు డయేరియా బారినపడుతున్నారని స్పష్టంచేశారు. ఇప్పటికైనా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను సంపూర్ణంగా నిర్మిస్తే మంచినీరు కలుషితం కాకుండా ఉంటుందని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు వల్లూరి సదాశివరావు, రామాల అంజిరెడ్డి, తిరుమలరావు, గోపి, జనవిజ్ఞాన వేదిక నేత గోరంట్ల వెంకట్రావు పాల్గొన్నారు.

నోటీసు

మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) తెనాలి వారి కోర్టులో

ఐ.ఏ. నెం. 80/2025 ఇన్ ఓ.యస్. నెం. 258/2020

బిట్వీన్ :

అన్నపరెడ్డి సీతారావమ్మ(డైడ్) మరియు వగైరాలు ...పిటీషనర్స్/వాదులు

ఎదిరి

తమ్మా వెంకట లక్ష్మి మరియు వగైరాలు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

టు:

ఆర్-2: తమ్మా కనకమ్మ, W/o.సత్యనారాయణ రెడ్డి

ఆర్-3: రెడ్డిబత్తుల వెంకట రత్తమ్మ, W/o. సుబ్బారెడ్డి

ఆర్-7: తమ్మా కల్పన, W/o. బ్రహ్మానంద రెడ్డి, అందరి నివాసం: మోదుకూరు గ్రామం, చుండూరు మండలం.

పై నెంబరు దావాలో ఐ.ఏ. 80/2025 పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాను నోటీసులు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తము శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు **ది.25-09-2025** తేదికి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు **ఉ॥గం॥10-30ని॥**లకు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటీషన్‌ను మీకు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా తేది. **25-09-2025**

ఎ.పి. పూర్ణా రెడ్డి, నిఖిల్ యస్.బి.

పిటీషనర్/వాది తరుపు అడ్వకేట్స్, తెనాలి, సెల్: 9010439368

నోటీసు

మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) తెనాలి వారి కోర్టులో

ఐ.ఏ. నెం. 81/2025 ఇన్ ఓ.యస్. నెం. 258/2020

బిట్వీన్ :

అన్నపరెడ్డి సీతారావమ్మ(డైడ్) మరియు వగైరాలు ...పిటీషనర్స్/వాదులు

ఎదిరి

తమ్మా వెంకట లక్ష్మి మరియు వగైరాలు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

టు:

ఆర్-2: తమ్మా కనకమ్మ, W/o.సత్యనారాయణ రెడ్డి

ఆర్-3: రెడ్డిబత్తుల వెంకట రత్తమ్మ, W/o. సుబ్బారెడ్డి

ఆర్-7: తమ్మా కల్పన, W/o. బ్రహ్మానంద రెడ్డి, అందరి నివాసం: మోదుకూరు గ్రామం, చుండూరు మండలం.

పై నెంబరు దావాలో ఐ.ఏ. 81/2025 పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాను నోటీసులు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తము శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు **ది.25-09-2025** తేదికి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు **ఉ॥గం॥10-30ని॥**లకు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటీషన్‌ను మీకు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా తేది. **25-09-2025**

ఎ.పి. పూర్ణా రెడ్డి, నిఖిల్ యస్.బి.

పిటీషనర్/వాది తరుపు అడ్వకేట్స్, తెనాలి, సెల్: 9010439368

నోటీసు

మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) తెనాలి వారి కోర్టులో

ఐ.ఏ. నెం. 82/2025 ఇన్ ఓ.యస్. నెం. 258/2020

బిట్వీన్ :

అన్నపరెడ్డి సీతారావమ్మ(డైడ్) మరియు వగైరాలు ...పిటీషనర్స్/వాదులు

ఎదిరి

తమ్మా వెంకట లక్ష్మి మరియు వగైరాలు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

టు:

ఆర్-2: తమ్మా కనకమ్మ, W/o.సత్యనారాయణ రెడ్డి

ఆర్-3: రెడ్డిబత్తుల వెంకట రత్తమ్మ, W/o. సుబ్బారెడ్డి

ఆర్-7: తమ్మా కల్పన, W/o. బ్రహ్మానంద రెడ్డి, అందరి నివాసం: మోదుకూరు గ్రామం, చుండూరు మండలం.

పై నెంబరు దావాలో ఐ.ఏ. 82/2025 పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాను నోటీసులు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తము శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు **ది.25-09-2025** తేదికి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు **ఉ॥గం॥10-30ని॥**లకు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటీషన్‌ను మీకు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా తేది. **25-09-2025**

ఎ.పి. పూర్ణా రెడ్డి, నిఖిల్ యస్.బి.

పిటీషనర్/వాది తరుపు అడ్వకేట్స్, తెనాలి, సెల్: 9010439368

డయేరియా బాధితులకు న్యాయం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ముఖ్యమంత్రి డయేరియా బాధితులను పరామర్శించి వారికి తక్షణ న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డయేరియా బాధితులను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ప్రతిఒక్కరి వద్దకు వెళ్లి వారిలో ధైర్యాన్ని నింపారు. హాస్పిటల్ సూపరింటెండెంట్‌ను కలిసి బాధితుల ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. అనంతరం వారు మాట్లాడుతూ గుంటూరు నగరంలో శానిటేషన్ పూర్తిగా కుంటుపడిందని, ఎక్కడా కాలువల తీసిన దాఖలాలు కనిపించడం లేదన్నారు. కోట్లాది రూపాయలు ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేస్తున్నా ఎక్కడా పరిశుభ్రత కానరావడం లేదన్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం మురికి కాలువల్లో పైప్ లైన్లు ఉండటం వలన ఆ పైప్ లైన్‌లలో ఎక్కడో చోట లీకేజీ జరగడం అపరిశుభ్రత నీరు కలవడం కారణంగా రోగాలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తురకపాలెం సంఘటన మరువకముందే అక్కడి బాధితులకు ఇంకా న్యాయం జరగకముందే గుంటూరులో దాదాపు 35 మంది డయేరియాతో ఆసుపత్రిలో చేరడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బిళ్లా సునీల్, ఏపీసీసీ డాక్టర్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జాన్‌బాబు, గద్దం పాల్ విజయ్ కుమార్, బొట్ల బ్రహ్మయ్య, కొజ్జా వెంకటేశ్వరరావు, రమిడిశెట్టి హనుమంతరావు, షేక్ మున్ని, యున్నం సుధీర్, షేక్ జాఫర్, షేక్ ఇంతియాజ్, పరిశుద్ధరావు, పాకనాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను టీడీపీ నాయకులు శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. మంగళగిరి పట్టణంలోని వెజిటెబుల్ మార్కెట్‌కు చెందిన కాటబత్తుని శ్రీనివాసరావుకు రూ.45,341 వేలు, ద్వారకానగర్‌కు చెందిన గద్వాల గీతకు రూ.32,255 వేలు, టిప్పర్లబజార్‌కు చెందిన బిట్రా నరసింహకు రూ.23,400 వేలు, ఎన్‌సీసీ రోడ్డుకు చెందిన బట్టు శేషగిరికి రూ.18 వేలు విలువైన చెక్కులు అందజేశారు. మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో నాయకులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు ఊట్ల దుర్గా మల్లేశ్వరి, నాయకులు ఊట్ల కనక మల్లికార్జునరావు, బిట్రా కోటేశ్వరరావు, పంది దుర్గారావు, పాగోలు శంకరరావు, పంది నాగులు, బిట్రా సూర్యచంద్ర రావు, కాటబత్తుల అంజియ్య, తెంపల్లి శంకరరావు, దామర్ల శ్రీను, కొక్కిరిపాటి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

వీవీఐటీయూలో ఎక్సోషియా-2కే25 సాంకేతిక సదస్సు

విశాలాంధ్ర-పెదకాకాని : వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలజి కల్ యూనివర్శిటీలోని ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా విద్యార్థి విభాగము ఆధ్వర్యంలో నిర్వహించ నున్న జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు ఎక్సోషియా-2కే25 సాంకేతిక వేడుకలను ప్రముఖ ఈవి సంస్థ ఐజెడ్‌ఫ్రీ ఆరోస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు ఎం.సత్యనారాయణ ప్రసాద్ ప్రారంభించారు. రెండురోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో సర్క్యూట్ కార్నివాల్, వాటి-ఏ-ఫైట్, కోడ్ బ్రేకర్స్, ఎలిమినేటర్స్ ఎరీనా, ప్రాజెక్ట్ ఎక్స్పో వంటి సాంకేతిక పోటీలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు వివిధ సాంకేతిక కళాశాలల నుంచి 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.సత్యనారాయణ ప్రసాద్ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ వెహికల్స్ రంగంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని, పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టు విద్యార్థులు సన్నద్ధం కావాలని సూచించారు. వీవీఐటీయూ రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, అకడమిక్ డీన్ డాక్టర్ కె.గిరిబాబు, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎవి నరేష్ బాబు, సంధానకర్త డాక్టర్ సి హెచ్ నాగసాయి కళ్యాణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

వీవీఐటీయూలో 'ఏటీ అండ్ టి ల్యాబ్స్ ప్రీ ప్లేస్‌మెంట్' టాక్

విశాలాంధ్ర-పెదకాకాని : నంబూరులోని వాసిరెడ్డి వెంక టాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలజికల్ యూనివర్శిటీలో ప్రముఖ టెలీకమ్యూనికేషన్స్ కంపెనీ ఏటి అండ్ టీ ల్యాబ్స్ నియా మక ప్రక్రియకు ముందు క్యాంపస్‌లో జరుగు ప్రీ ప్లేస్‌మెంట్ టాక్, ఇంటరాక్షన్, ఇన్ఫర్మేటివ్ ఇంటరాక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యవక్తలుగా ఏటి అండ్ టీ ల్యాబ్స్ టాలెంట్ అక్విజిషన్ డైరెక్టర్ పద్మజా శ్రీరామ్, సీనియర్ స్పెషలిస్ట్ గోపినాథ్ సంగరాజు పాల్గొన్నారు. విద్యార్థులకు ఏటీ అండ్ టీ ప్రతినిధులు కెరీర్ అవకాశాలు, కంపెనీ సంస్కృతుల గురించి వివరించారు. కంపెనీ అందించు ఇంటర్న్‌షిప్, ఎంట్రీ లెవెల్ స్థానాలు, కెరియర్ మార్గాలను వివరించారు. పద్మజా శ్రీరామ్ మాట్లాడుతూ వేగంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు తక్షణం అనుసరించగలగాలని అన్నారు. కార్పొరేట్ ప్రపంచంలో తమ భవిష్యత్తును అందంగా మలుచుకో వాలంటే సాంకేతిక మార్పులను నిత్యం గమనించాలని ప్రస్తుతం వేగంగా అభివృద్ధి చెందుతున్న కృత్రిమమేధ ప్రాముఖ్యతను విద్యార్థులు తెలుసుకోవా లని అన్నారు. కార్యక్రమంలో వీవీఐటీయూ రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జు నరెడ్డి, సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ వి.రామచంద్రన్, సీఎస్ఎం విభాగాధి పతి డాక్టర్ కె.సురేష్, కెరీర్ డెవలప్మెంట్ సెంటర్ సభ్యులు పాల్గొన్నారు.

సత్యా ఏజెన్సీలో జీఎస్టీ 2.0 ఆఫర్లు ప్రారంభం

విశాలాంధ్ర-తాడేపల్లి : బైపాస్ రోడ్డులోని సత్య ఏజెన్సీలో జీఎస్టీ 2.0 ఆఫర్లను ప్రారంభించినట్లు సత్య డీజీఎం ఆనంద్ కుమార్ తెలియజేశారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జీఎస్టీ రేట్లు తగ్గిన నేపథ్యంలో ఎల్ఈడీ టీవీలు, ఏసీలు, డిష్ వాషర్లు తదితర వస్తువులపై మా షోరూమ్‌లో భారీ డిస్కౌంట్లు అమలులోకి వస్తాయని అన్నారు. ఈ జీఎస్టీ 2.0 ఆఫర్లు ఈ నెల 22వ తేదీ ఉదయం 6 గంటల నుంచి అధికారికంగా ప్రారంభం కానున్నాయని తెలిపారు.

290వ రోజుకు చేరిన దీక్షలు

విశాలాంధ్ర-తాడేపల్లి : తమకు రావలసిన బకాయిల కోసం ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 290వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను కూరపాటి స్టీవెన్, కె.ఆదినారాయణ, బి.సూర్యప్రకాష్, ఎం.ఆశీర్వాదం, యహోషువ ప్రారంభించారు. దీక్షల్లో మొలకా శారదా, బొందలపాటి నవనీతం, దేరంగుల రమణ, వేము రిబ్కా, దామ వరపు సువర్ణకుమారి కూర్చున్నారు. కార్యక్రమంలో బురగ అంకయ్య, ఇస్మాయిల్, జి.వెంకటేశ్వర్లు, వై.సాంబశివరావు, డి.నాగేశ్వరరావు, ఇశ్రాయిల్, శరమ్మా పాల్గొన్నారు.

Share Certificates Lost

It is notified for the information that my Share Certificates of Tamilnad Mercantile Bank Ltd., Folio No.00021404 & Certificate Nos. 25032 (05 Shares) & 60276 (2500 Shares) Dist. No's. 212834 -212838 & 34248955 - 34251454 (No.of Shares 2505) misplaced from my Scooter at my House to Bus Stand Centre and I am unable to trace it and I request to handover the below mentioned address. If found by any body.

Name : Srinivasarao Nerella

5-42-2, Brodipet, 6/9 Line, Guntur. AP-522002. Cell: 9394100975

రైల్వే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

విశాలాంధ్ర-తెనాలి : సౌత్ సెంట్ర ల్ రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యాలయం వద్ద శుక్రవారం కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ సెక్ర టరీ రవిబాబు, నరేష్‌లు మాట్లాడుతూ 8వ వేతన సంఘం ఏర్పాటులో ప్రభు త్వం జాప్యం చేస్తోందన్నారు. వెంటనే కమిషన్ ఏర్పాటు చేసి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. లేకపోతే ఆందోళ నలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అన్ని డిపార్ట్‌మెంట్ల రైల్వే కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొని తమ ఐక్యత తెలియజేశారు.

హామీలు అమలు పరచాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-మంగళగిరి : విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఏఐఎస్ఎఫ్ శాఖ అధ్యక్షులు పాలెం నాసరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వద్ద రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్స్ బకాయిలు విడుదల చేయాలని, వైద్య విద్యను ప్రైవేటీకరణ ఆపాలని, ఉన్నత విద్యకు శాపంగా మారిన జీఓ నెంబర్ 77 రద్దు చేయాలని, డిగ్రీ అడ్మిషన్లు ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేసి పాత విధానంలో కొనసాగించి సకాలంలో నోటిఫికేషన్ విడుదల చేయాలని నిరసన వ్యక్తం చేశారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి వాటి పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని నాసరయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అఖిల్, కార్యదర్శి శ్రీకాంత్, గణేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు

విశాలాంధ్ర-తెనాలి : నిబంధ నలు ఉల్లంఘించే అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ ఇన్‌ఛార్జ్ కమిషనర్ పి.శ్రీకాంత్ హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, ఆర్టీజీఎస్ శాటిలైట్ ద్వారా పర్యవేక్షణ ఉంటుందన్నారు. సెప్టెంబర్ 1 తరువాత నిర్మించిన కట్టడాలకు బిపిఎస్ వర్తించదని ఆయన స్పష్టం చేశారు. నిబంధనలు పాటించాలని ప్రజలను కోరారు.

స్వచ్ఛతాహి సేవాపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-మంగళగిరి : నిర్మల ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ భాగస్వామ్యంతో స్వచ్ఛతాహి సేవ-2025 కార్యక్రమాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఈ నెల నుంచి అక్టోబర్ 2 వరకు జరుగుతున్న ఈ కార్యక్రమం కమిషనర్ షేక్ అలీం బాషా సూచనల మేరకు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, ఫార్మకాలజీ అండ్ ఫార్మసీ ప్రాక్టీస్ విభాగం ఆధ్వర్యంలో జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పాముల రెడ్డి ర్యాలీకి శుభారంభం చేసి 'స్వచ్ఛత మన ఇల్లు, కళాశాల, ఊరు నుంచి ప్రారంభమై దేశమంతా వ్యాపించాలి. స్వచ్ఛమైన భారత్ అంటే ఆరోగ్య భద్రత కలిగిన దేశం' అని విద్యార్థులకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. ర్యాలీ ఆత్మకూరు హైవే అండర్‌పాస్ వద్ద మానవ హారంగా ఏర్పడి, విద్యార్థులు నినాదాలు చేస్తూ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులందరితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించగా, దానికి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రేఖా నరేష్ బాబు మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మయ్య, డాక్టర్ జోయల్, వి.జోజి బాబు, పి.తేజశృతి తదితరులు పాల్గొన్నారు. ఎన్విరాన్‌మెంటల్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం, శానిటేషన్ సూపర్‌వైజర్ నజ్మా హాజరయ్యారు. విద్యార్థుల ఉత్సాహభరితమైన భాగస్వామ్యాన్ని సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రేవరెండ్ సిస్టర్ జి.నిర్మల జ్యోతి అభినందిస్తూ 'దేశ ఆరోగ్య భద్రత కోసం ఈ తరహా అవగాహన కార్యక్రమాలు అత్యంత ప్రాధాన్యం సంతరించుకున్నాయని' పేర్కొన్నారు. ర్యాలీని ఎన్ఎస్ఎస్ స్టూడెంట్ కోఆర్డినేటర్స్ ఎస్.బ్లెస్సి, ఎస్.రేవంత్ సాయి, ఎం.భార్గవి ప్రియ, టి.సుస్మిత, జి.హర్షవర్ధన్, బి.తేజ వివేక్, జాన్ వెస్లీ సమన్వయం చేశారు. కళాశాల విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

FEDBANK FINANCIAL SERVICES LIMITED

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నం.1101, 11వ అంతస్తు, సిగ్నస్, ప్లాట్ నం.71ఎ, పొవై, పాస్పోలి, ముంబై-400087

స్వాధీనత ప్రకటన

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ అధీకృత అధికారియైన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత, తనఖాదారు, సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు :- (1) ఎం/ఎస్. శ్రీ మహాలక్ష్మి నర్సరీ ఫామ్ (రుణగ్రహీత), (2) శ్రీమతి పాసం నాగ మల్లేశ్వరి (సహ-రుణగ్రహీత), (3)శ్రీ పాసం శ్రీనివాస రెడ్డి లకు నోటీసులో ప్రస్తావించిన మొత్తం బకాయి రుణఖాతా FEDVIJSTL0485302 నందు ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృశ్చిక ఖర్చులు వగైరాలతో కలిసి తేదీ: 04.06.2025 నాటికి రూ.22,27,759/- (ఇరవైరెండు లక్షల ఇరవైఏడు వేల ఏడువందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) లను నోటీసు తేదీ నుండి 60 రోజుల్లో తిరిగి చెల్లించవలసిందిగా పిలుపునిస్తూ తేదీ : 10.06.2025 న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీతలు మరియు హామీదారు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున దిగువ సంతకందారు నిబంధనల్లో తెలిపిన నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ క్రింద వివరించిన ఆస్తిని తేదీ: 15/09/2025 న లాంఛనప్రాయంగా స్వాధీనపర్చుకొనడమైనది ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీతలు/హామీదారు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని మరియు ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు, రుణఖాతా FEDVIJSTL0485302 నందు ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృశ్చిక ఖర్చులు వగైరాలతో కలిసి తేదీ: 04.06.2025 నాటికి రూ.22,27,759/- (ఇరవైరెండు లక్షల ఇరవైఏడు వేల ఏడువందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) ల కొరకు ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు మరియు సాధారణప్రజలను హెచ్చరించడమైనది.

హామీగా పెట్టిన ఆస్తులను తిరిగి పొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

షెడ్యూల్: తనఖా పెట్టిన ఆస్తి వివరాలు: గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లిసబ్-రిజిస్ట్రార్, రాజుపాలెం మండలం, బలిజేపల్లి శివారు కొత్తపాలెం గ్రామం, బలిజేపల్లి సర్వే నం. 259/3లో ఆర్‌సిసి దాబా ఇంటితో ఉన్న 484 చదరపు గజాల విస్తీర్ణపు స్థలం యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు : తూర్పు: 20 అడుగుల పంచాయతీ రోడ్డు, పడమర : జట్టు మస్తాన్ స్థలం, ఉత్తరం : తోకల నాగయ్య స్థలం, దక్షిణం : పాసం నారాయణ బీ షెడ్యూల్ ఆస్తి

ప్రదేశము : గుంటూరు
తేదీ : 15/09/2025

సం/- అధీకృత అధికారి
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

పోస్టల్ భవనాన్ని పరిశీలించిన సూపరింటెండెంట్

విశాలాంధ్ర-దాచేపల్లి : నరసరావుపేట పోస్టల్ సూపరింటెండెంట్ మొహమ్మద్ జాఫర్ సాధిక్ శుక్రవారం దాచేపల్లి వచ్చారు. స్థానిక గ్రంథాలయం ప్రాంతంలో రూ.45 లక్షల వ్యయంతో నిర్మించిన పోస్టల్ భవనాన్ని ఆయన పరిశీలించారు. భవన నిర్మాణం పూర్తి కావడంతో దాని ప్రారంభోత్సవానికి శాఖాపరంగా తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయనతో పాటు మాచర్ల పోస్టల్ ఇన్‌స్పెక్టర్(ఐపీఓ) పాలపర్తి అశోక్ తదితరులు ఉన్నారు. ఇదిలా ఉండగా పోస్టాఫీసులో పనిచేయని నెట్‌వర్క్, ఇబ్బందిపడుతున్న ఖాతాదారులు శీర్షికతో శుక్రవారం విశాలాంధ్రలో ప్రచురితమైన కథనాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళినట్లు ఐపీఓ అశోక్ చెప్పారు. చెన్నైకు సంబంధించిన సీపీ నెట్‌వర్క్ వారితో కూడా మాట్లాడినట్లు తెలిపారు. నరసరావుపేట డివిజన్ సూపరింటెండెంట్ దృష్టిలో కూడా ఈ విషయం ఉన్నట్లు వివరించారు. త్వరగా ఈ సమస్యను పరిష్కరించి ఖాతాదారులకు ఇబ్బంది కలగకుండా చూస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

పాఠశాలలో ప్రత్యేక తరగతుల నిర్వహణ

విశాలాంధ్ర-దాచేపల్లి : ఆదర్శ పాఠశాలలో సీట్లు సాధించడం కోసం 4, 5 తరగతుల విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు దాచేపల్లి ఎస్సీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు తగరం ఆనంద్ కుమార్ చెప్పారు. శుక్రవారం ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదు తరగతి గదులున్న ఈ పాఠశాలలో 130 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. పాఠశాల అభివృద్ధిలో భాగంగా వారధి ఫౌండేషన్‌తో పాటు తను కూడా వ్యక్తిగతంగా రూ.1.50 లక్షలు వెచ్చించి క్రీడా ప్రాంగణం అంతా ఎర్ర మట్టి తోలించి చదును చేయించడంతో పాటు చుట్టూ మొక్కలు నాటి వాటిని పెంచుతున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయ సంఘ నాయకులు వట్టెపు నాగేశ్వరరావు, పప్పుల రాజా, షేక్ మస్తాన్ వలీ, ఉపాధ్యా యులు స్వర్ణ కుమారి, నాగజ్యోతి, యామిని, సుహాసిని, విద్యా కమిటీ చైర్మన్ బండ్ల మరియదాసు, వైస్ చైర్మన్ సాగరిక, అధికారులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

రహదారిపై ముళ్ల కంప తొలగింపు

విశాలాంధ్ర-వినుకొండ: నియోజకవర్గంలోని పిట్టంబండ గ్రామం నుంచి చెట్టుపల్లి పోయే రహదారి ఇరువైపులా ముళ్ల చెట్లతో నిండి పోయింది. ప్రతిరోజు రైతులు పొలాలు వైపు వెళ్లాలన్న చాలా ఇబ్బందికరంగా మారింది. అంతేకాకుండా రాత్రిపూట సమయంలో పాములు, చెడపురుగులు వంటివి ఆ పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ ఉంటాయి. సాయంత్రం చీకటి పడగానే అటువైపు వెళ్లాలంటే ప్రజలు భయపడిపోతున్నారు. రోడ్డుకు ఇరువైపులా ముళ్లకంపను ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు సొంత నిధులతో తొలగించారు. క్లస్టర్ ఇంచార్జ్ వినుకొండ మండలం మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మక్కెన కొండలు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. జీవీని ఆయా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

రేషన్ డీలర్లకు మిషన్లు పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.సురేష్ నాయక్ ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన రేషన్ మిషన్‌లను నియోజకవర్గంలోని రేషన్ డీలర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిటి మురళి, ఆర్ఐ శ్రీహరి, రెవిన్యూ సిబ్బంది, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-నూజెండ్ల : స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరి ఉమాదేవి అన్నారు. ఆమె మాట్లాడుతూ మీరు ఆరోగ్యంగా ఉంటూ గ్రామాలను శుభ్రంగా ఉంచాలని సూచనలు చేశారు. గ్రామాలలో గృహిణుల దగ్గర చెత్త స్వీకరించేటప్పుడు తడి, పొడి చెత్తను వేరు చేసి తీసుకొని డంపు యార్డు వద్ద డంపు చేయాలని తెలియజేశారు. డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ, వైద్యాధికారి దీపిక మంజూష, సర్పంచ్ వీర్ల వెంకటస్వామి, లగడపాటి వెంకట్రావు, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, ఏఎన్ఎంలు, ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

హస్తశిల్ప ప్రాశిక్షణ కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర-దుర్గి : మండల కేంద్రమైన దుర్గిలోని నాగార్జున శిల్ప కళాశాలలో శుక్రవారం గురు శిష్య హస్తశిల్ప ప్రాశిక్షణ కార్యక్రమాన్ని గుంటూరు లేపాక్షి హస్తకళల అభివృద్ధి అధికారి రవీంద్ర గౌతమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'చరిత్రను చెక్కే చేతులు - గురు శిష్య హస్తశిల్ప ప్రాశిక్షణ కార్యక్రమం, దుర్గి శిల్పకళాకారుల కోసం లేపాక్షి కార్పొరేషన్ లిమిటెడ్, టెక్స్‌టైల్ మంత్రిత్వశాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి నవంబర్ 18వ తేదీ వరకు(2 నెలలు) 30 మంది శిక్షణార్థి శిల్పులు దుర్గి శిల్ప కళాశాలలో నిష్ణాతులైన శిల్పి(గురు) మార్గదర్శకత్వంలో రాతి శిల్పకళలో శిక్షణ పొందనున్నారు. ఈ శిక్షణ దుర్గి రాతి శిల్పకళను అభివృద్ధి పరచేందుకు దోహదపడుతుందని అన్నారు. దుర్గి రాతి శిల్పకళ వారసత్వాన్ని కాపాడడం, యువ శిల్పకారులకు నైపుణ్యం అందించడం, ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. నాగార్జున శిల్ప కళాశాల నిర్వాహకులు చెన్నుపాటి శ్రీనివాసాచారి మాట్లాడుతూ నిలిచిపోయిన శిక్షణ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం వెలుగులోకి తెచ్చిందని అన్నారు. లేపాక్షి మేనేజర్ ఎస్. యుగంధర్, నాగార్జున శిల్ప కళాశాల నిర్వాహకులు చెన్నుపాటి శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

వీల్ చైర్లు అందజేత

విశాలాంధ్ర-అమరావతి : సొంత డబ్బుతో పెదకూరపాడు నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు మొదలుపెట్టారు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్. దీనిలో భాగంగా అమరావతి మండలంలోని లేమల్లె గ్రామానికి చెందిన నడవలేని ఇద్దరూ ముస్లిం ఆడ పిల్లలకు సొంత ఖర్చులతో వీల్‌చైర్లు కొనిచ్చారు. ఈ సందర్భంగా ఆ కుటుంబంలో ఇంటి యజమాని మాట్లాడుతూ పది సంవత్సరాల నుంచి ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదని, చెప్పిన వెంటనే ఎమ్మెల్యే వీల్‌చైర్స్ కొనిచ్చి మానవత్వం చాటుకున్నారని అన్నారు. పెన్షన్ కూడా పెట్టిస్తామని మాట ఇచ్చారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు.

శాఖ గ్రంథాలయ అధ్యక్షులుగా జాజిబాబు

విశాలాంధ్ర-అమరావతి : నిత్యం పాఠకులకు విజ్ఞానాన్ని వినోదాన్ని అందించే అమరావతి శాఖ గ్రంథాలయానికి నూతన నాయకత్వ ఎంపిక శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖా గ్రంథాల ఇన్‌చార్జ్ ఎం.వెంకాయమ్మ మాట్లాడుతూ అమరావతి శాఖ గ్రంథాలయానికి అధ్యక్షులుగా ఆర్‌వీవీఎన్ కళాశాల కరస్పాండెంట్ చేకూరి జాజిబాబు, ఉపాధ్యక్షులు పుట్టిరాజు నాగేశ్వరరావు, సెక్రెటరీ అమరావతి గ్రంథాలయ శాఖ కార్యాలయానికి స్థలదాత తలం బ్రహ్మయ్య మనవడు తలం ప్రదీప్, జాయింట్ సెక్రెటరీ అమరావతి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు మేకల హనుమంతరావు యాదవ్, ట్రెజరర్ గ్రంథాల ఇన్‌చార్జ్ ఎం.వెంకాయమ్మ ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం పాఠకులతో కళకళలాడే విద్యాలయం లాంటి గ్రంథాలయాన్ని అభివృద్ధిపరచటంలో తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

మహిళల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : మహిళల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయమని స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యులు మహేష్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆసుపత్రిలో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యులు మహేష్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ పథకం ఎంతో దోహదపడుతుందని అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం బాగుంటుందని అన్నారు. అనంతరం స్థానిక ఆసుపత్రిలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రావణ్ నాయక్, నిరంజన్ రెడ్డి, బాలు, రాణి, స్థానిక టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు మైలపల్లి అప్పలరాజు, ఆడెపు కోటయ్య, తోటకూర పరమేశ్వరరావు, బొబ్బిలి చంద్రశేఖర్, బసివిరెడ్డి, కట్టారాజు, మస్తాన్, గంటా ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ స్కూల్ డ్రైవ్ డే

విశాలాంధ్ర-రొంపిచర్ల : విప్పర్లలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎస్‌సీ)లో శుక్రవారం స్వచ్ఛ పక్షోత్సవంలో భాగంగా గ్రీన్ స్కూల్ డ్రైవ్ డే కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు స్లోగన్స్, పోస్టర్స్, పాంప్లెట్స్ తయారీ విధానం గురించి వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు నీటి సంరక్షణ అవశ్యకత గురించి వివరించారు. ప్రతి విద్యార్థి ప్రతి రోజు ఒక లీటరు నీటిని ఆదా చేయాలని, వృథా తగ్గించాలని అన్నారు.

దసరా గోడపత్రికల ఆవిష్కరణ

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక బోసు బొమ్మ సెంటర్ వద్ద గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్రుల సందర్భంగా శుక్రవారం ఆలయ ఆవరణలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు.. అనంతరం కమిటీ వారు మాట్లాడుతూ.. ఈనెల 22నుంచి వచ్చే నెల రెండో తారీకు వరకు నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ వారు నిర్ణయించారు. ఈ ఉత్సవాలకు పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొంటారని వారు తెలిపారు. పది రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రతిరోజు కుంకుమ పూజలు, చండీ హోమాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు పండగ నాడు సెమీ పూజ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు జొన్నలగడ్డ బాబ్జి, గౌరవ అధ్యక్షులు తాతా వెంకట సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ అమర్నాథ్, రెడ్డి నగేష్ బాబు, కోశాధికారి పెండ్యాల సురేష్, కొల్లిపర వెంకట నాగేశ్వరరావు, సదావర్తి సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని పూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

మాజీ ఎమ్మెల్యే హౌస్ అరెస్ట్

విశాలాంధ్ర-వినుకొండ: మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడును ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసేందుకు కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ వైసీపీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించనున్న చలో పిడుగురాళ్ల కార్యక్రమానికి వెళ్లనీయకుండా వారి నివాసంలో హౌస్ అరెస్ట్ చేశారు.

బొల్లా ఆరోపణలపై ఖండన

విశాలాంధ్ర-వినుకొండ : ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులుపై మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేసిన వ్యాఖ్యలను నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగ శ్రీను రాయల్ తీవ్రంగా ఖండించారు. గురువారం జరిగిన ఒక విలేకరుల సమావేశంలో నాగ శ్రీను మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జనసేన కార్యకర్తలపై పెత్తనం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో అవినీతికి దూరంగా, మంచి పేరున్న నాయకులలో జీవీ ఆంజనేయులు ఒకరని ఆయన అన్నారు. బయో ఉత్పత్తుల అమ్మకాల విషయంలో బొల్లా బ్రహ్మనాయుడు చేసిన ఆరోపణలను ఖండిస్తూ, బయో ఉత్పత్తులను బలవంతంగా అమ్మమని ఎవరూ చెప్పలేదని ఆయన పేర్కొన్నారు.

యూరియా పంపిణీ ప్రక్రియ పరిశీలన

విశాలాంధ్ర-పెదకూరపాడు : సచివాలయం-2 పరిధిలో రైతులకు యూరియా పంపిణీ శుక్రవారం చేపట్టారు. పంపిణీ విధానాన్ని ఏఓ కృష్ణయ్య పరిశీలించారు. రైతులకు యూరియా కొరతలేదని అవసరమైన అందరికీ అందుతుందన్నారు. అపోహలు నమ్మి యూరియాను స్టాక్ పెట్టుకోవద్దని సూచించారు. అవసరమైన కొలదే యూరియాను కొనుగోలు చేసి పంట పొలాలకు వినియోగించాలని ఆయన కోరారు. శనివారం ఒకటి మూడు సెంటర్లకు యూరియా వస్తుందని అన్నారు. యూరియా ప్రతి రైతుకు అందేలా చర్యలు తీసుకుంటామని టీడీపీ మండల అధ్యక్షులు బ్రహ్మయ్య తెలిపారు.

ఆరోగ్య జీవనానికి శ్రద్ధ చూపాలి

విశాలాంధ్ర-దుర్గి : ఆరోగ్యకరమైన జీవితానికి ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలని ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శిబిరంలో స్త్రీలకు అందిస్తున్న ప్రత్యేకమైన సేవలు, శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన పౌష్టికాహార పదార్థాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ భానుప్రకాష్, డాక్టర్ సైదులు మాట్లా డుతూ ఇంట్లో స్త్రీ ఆరోగ్యంగా ఉంటే ఇంట్లో ఉండే వారం దరూ ఆరోగ్యంగా ఉంటారని భావించి ప్రధాని నరేంద్ర మోదీ ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వారు అన్నారు. మాచర్ల టీబీ యూనిట్ సూపర్‌వైజర్ భీమా నాగేశ్వరరావు టీబీ వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, టీబీ లక్షణాలు వచ్చిన వారు తీసు కోవలసిన సూచనలు సలహాలు ఇచ్చారు. మహిళలు అందరికీ బీపీ, షుగర్, ఎనీమియా, ఇతర గర్భకోశ వ్యాధులకు సంబంధించిన పరీక్షలు జరిపారు. హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలి

వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు కె.మహేష్

విశాలాంధ్ర - ఘంటసాల : అర్హులైన వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలని వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు కె.మహేష్ అన్నారు. గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ వీఆర్ఏల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు ఘంటసాల తహసీల్దార్ కార్యాలయం వద్ద మండల వీఆర్ఏలు శుక్రవారం నిరసన తెలియజేశారు. మండలం లో సుమారు 30 మంది వీఆర్ఏలు ఉన్నామని, నిత్యావసరాలతో పాటు అన్నిధరలు పెరిగిపోతున్నా వీఆర్ఏలకు కేవలం రూ.10,985లు మాత్రమే జీతాలు ఇవ్వడం బాధాకర మన్నారు. జీతి భత్యాలు పెరుగుదల లేక, కుటుంబ పోషణ భారమై ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి వీఆర్ఏలకు పేస్కేల్ అమలు చేయాలని, అర్హులైన వీఆర్ఏలకు వీఆర్వోలుగా, అటెండర్లుగా పదోన్న తలు కల్పించాలని, వీఆర్ఏలకు నైట్ వాచ్‌మెన్, అటెండర్ డ్యూటీలు రద్దు చేయాలని, వీఆర్ఏలకు డీఏలు పునరుద్ధరించాలని, వీఆర్ఏల సర్వీస్ రూల్స్ పాటించాలని, అధిక పని ఒత్తిడి తగ్గించాలని, సర్వీస్ రూల్స్ అతిక్రమించి శ్రమదోపిడి చేస్తున్న ఇతర డ్యూటీలను నివారించాలని కోరారు. ఆయా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసీల్దారు వినతిపత్రం అందించారు. ఘంటసాల మండల వీఆర్ఏల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కె.మహేష్, కె.వెంకటేశ్వరరావు, వీఆర్ఏలు సీహెచ్.బాలశ్రీను, కె.రవీంద్ర, బి.దేవకి, కె.మౌనిక, ఎల్.సుధాకర్, పి.అమృతం, కె.గోవిందు, కె.బాలశంకరరావు, పి.నాగ సుబ్రహ్మణ్యం, వి.వేణు గోపాలరావు, ఎం.బసవయ్య, వి.చంద్రరావు, జి.చింతయ్య, ఎం.ఏసుదాసు, ఎం.రామ కృష్ణారావు పాల్గొన్నారు.

ఘనంగా పోషకాహార మాసోత్సవాలు

విశాలాంధ్ర-పెదపారుపూడి: బయట తయారుచేసిన ఆహారాలు పిల్లలైనా పెద్దలైన తినకూడదని అటువంటి ఆహారం తీసుకోవడం వలన పిల్లలలో (ఊబకాయం)లావు, అనేక రకాలైన బలహీనతలు వచ్చే అవకాశం ఉన్నందున ఇంట్లోనే ఆహారం తయారు చేసుకుని తినటం వలన పిల్లలు పెద్దలు కూడా ఆరోగ్యకరంగా ఉంటారని చినపారుపూడి గ్రామ సర్పంచ్ నగుళ్ళ శ్రీనివాస రావు శుక్రవారం అన్నారు. మండలంలోని చినపారుపూడి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో జి. అరుణకుమారి, వానపాముల అంగన్వాడీ కేంద్రంలో ఎం. శివ నాగమణి ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చినపారుపూడి సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, పిల్లలందరూ పాఠశాలల్లోనే ఉండే విధంగా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వం అందించే పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దయామణి, ఏఎన్ఎం రంగమ్మ, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల కోసం రిక్షా కొనుగోలు

విశాలాంధ్ర-తిరువూరు: మల్లేల గ్రామపంచాయతీ నందు స్వచ్చాంధ్ర-స్వచ్ఛరథం (రిక్షా) గ్రామపంచాయతీ ద్వారా కొనుగోలు చేసి గ్రీన్ అంబాసిడర్ల చేత వారి గౌరవాన్ని పెంచే విధంగా రిబ్బన్ కట్ చేయించి శుక్రవారం ప్రారంభించారు. ఈ కొత్త రిక్షా ద్వారా గ్రామ పరిశుభ్రతను మరింత సమర్థవంతంగా నిర్వహించి, శుభ్రత-ఆరోగ్య పరిరక్షణలో మల్లేల గ్రామపంచాయతీ ఆదర్శంగా నిలవ నుందని గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో సర్పంచ్ వంగూరి మరియమ్మ, పంచా యతీ సెక్రెటరీ మోదుగు రవికాంత్, పీఏసీఎస్ చైర్మన్ గడిపర్తి హనుమంతరావు, మద్దినేని రామారావు, బొద్దు కోళ్ల ప్రేమ్‌రాజ్, ఆరేపల్లి నవీన్, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొని ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వీఆర్ఏల నిరసన ధర్నా

విశాలాంధ్ర-కూచిపూడి: తహసీల్దార్ కార్యాలయాల్లో వీఆర్ఏలతో ప్రస్తుతం కొనసాగిస్తున్న నైట్ వాచ్‌మెన్, అటెండర్ డ్యూటీలను రద్దు చేయాలని వీఆర్ఏలు డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు రెండురోజులు పాటు నిర్వహించే ధర్నాలో ముగింపు రోజైన శుక్ర వారం మొవ్వ తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ఏలు నిరసన ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయా ల్లోని నైట్‌వాచ్-మెన్, అటెండర్ పోస్టులను వీఆర్ఏలతో భర్తీ చేయించాలని డిమాండ్ చేశారు. అర్హతకలిగిన వీఆర్ఏలకు వీఆర్వోలుగా పదోన్నతి కల్పించాలని, వీఆర్ఏలకు పేస్కేల్ అమలు పరచాలని సూచించారు. ఈ ధర్నాకు వీఆర్వో సైతం మద్దతు ప్రకటించారు. కార్యక్ర మంలో వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు పెదసనగంటి రాజేష్, వీఆర్ఏలు పలువురు పాల్గొన్నారు.

స్కూల్ ఫెడరేషన్ ఆటలపోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-విస్సన్నపేట : విస్సన్నపేట మండలస్థాయి స్కూల్ ఫెడరేషన్ ఆటల పోటీలను అధికారులు శుక్రవారం నుంచి ప్రారంభించారు. మండలం లోని నరసాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ పోటీలను ఎంపీడీవో సీహెచ్. చిన్నరాట్నాలు ప్రారంభించగా, పలు అంశాల్లో విద్యార్థులకు పోటీలు ప్రారంభించారు. సభలో విద్యార్థులు క్రీడల్లో తమదైన ప్రతిభ చూపేందుకు ఆసక్తి చూపాలని, తద్వారా శారీరక ఆరోగ్యంతోపాటు, పోటీతత్వం అలవడు తుందన్నారు. హెచ్ఎం.శోభాలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మీవో సుధాకర్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా పోషకాహారం కార్యక్రమం

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం కోడ్ నందు పోషణ మహ ఘనంగా నిర్వహించిన అంగన్వాడీ కార్యకర్తలు ఏపీడబ్ల్యూసీ పరిధిలోని 0-6 మరియు 3-6 సంవత్సరాల పిల్లల తల్లులు, గర్భవతులు, బాలింతలకు, ఏరియాలోని లబ్ధిదారులను ఆహ్వానించి అంగన్వాడీ కేంద్రం నందు పంపిణీ చేసే బాల సంజీవని కిట్స్ యొక్క ఆవశ్యకతను వివరించారు. 6 నెలలు నిండిన తర్వాత తల్లిపాలతో పాటు పోషకాహారం బాలామృతం ఆవశ్యకతను తెలియజేశారు. ఆకు కూరలు మునగాకులలో లభించే పోషణ ఆహారం గురించి లబ్ధిదారులకు తెలిపారు షోషణ మహాకార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏ.నాగమణి, బి. ప్రవంతి, కే.పద్మ, జీ.జ్యోతి, ఈ.సునీత, పి. బుజ్జి, యం. కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

ఆటో ప్రమాద బాధితునికి జనసైనికుల సాయం

విశాలాంధ్ర - చల్లపల్లి : ఆటోప్రమాద బాధితునికి అండగా ఉంటామని నియోజకవర్గ యువనేత మండలి వెంకట్రామ్ భరోసా ఇచ్చారు. చల్లపల్లి నారాయణరావునగర్ ఎస్టీ కాలనీకి చెందిన పారిశుధ్య కార్మికురాలు కుంభా సునీత కుమారుడు రవితేజ ఆటోప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. 23 ఏళ్ల రవితేజకు భార్య, ఏడాదిలోపు వయసున్న కుమారుడు ఉన్నారు. మార్చిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి మంచానికే పరిమితమైన విషయం తెలుసుకున్న చల్లపల్లి మండల జనసేన నేతలు చొరవతో విరాళాలు సమీకరించారు. జనసేన తరపున రూ.20వేల సహాయాన్ని శుక్రవారం మండలి వెంకట్రామ్ చేతులమీదుగా బాధితునికి అందించారు. ఈ సందర్భంగా బాధితుడు, కుటుంబ సభ్యులతో మాట్లాడిన వెంకట్రామ్ వైద్యపరంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సహకారంతో కృషిచేసి అండగా నిలుస్తామన్నారు. నిరుపేద కుటుంబం కావటం, రోజువారీ కష్టంపైనే ఆధారపడిన కుటుంబం ఇబ్బందుల్లో ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యే ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చేలా సహకారం అందిస్తామన్నారు. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, సొసైటీ చైర్పర్సన్ బొందలపాటి వీరబాబు, నేతలు తోట మురళీకృష్ణ, సూదాని నందగోపాల్, ఎం.రంజిత్, ఉరిమి మణికాంత్, ప్రెస్ పూర్ణ, అడపా రవి, మిరియాల జితేంద్ర, రావి రాజేశ్వరరావు, సూదాని పూర్ణ, కలపాల ప్రసాద్, ఆకుల పవన్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార వేడుకలు

విశాలాంధ్ర- కూచిపూడి : మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టులోని కూచిపూడి సెక్టార్ పరిధిలోని కూచిపూడి-1వ కేంద్రంలో శుక్రవారం ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మహ సుపోషిత్ భారత్ పోషకాహార వేడుకలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సెక్టార్ సూపర్వైజర్ ఏఎస్ కళ్యాణి మాట్లాడుతూ పురుషుల భాగస్వామ్యం, సంరక్షణలో నిర్వహించాల్సిన కార్యక్రమాలతో పాటు అత్యంత విలువైన పోషకాల ద్వారా రక్తహీనతలు తొలగించుకోవాలని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా కొనసాగాలని పేర్కొంటూ పలు సూచనలు ఇచ్చారు. గర్భవతులు, బాలింతలు, కిషోర్ బాలికలు, పాల్గొనగా అంగన్వాడీ కార్యకర్త ఎం సరస్వతి, హెల్పర్ కె అనురాధ సహకరించారు.

ఎస్.ఈగా "కృష్ణా నాయక్‌కు పదోన్నతి

విశాలాంధ్ర-ఉయ్యూరు: ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఏపీ సిపిడీసీఎల్)లో ఇ.ఇగా పనిచేస్తున్న డి. కృష్ణనాయక్ సూపరిం టెండెంట్ ఇంజనీర్ (ఎస్.ఈ) హోదా కు పదోన్నతి పొందారు. ప్రస్తుతం ఉయ్యూరు డివిజన్‌లో డివిజనల్ ఇంజనీర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆయన, ఇటీవల ప్రమోషన్ ప్రకటించారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానికంగా ఉయ్యూరు టౌన్ గండి గుంట షిఫ్ట్ ఆపరేటర్స్ బృందం కృష్ణ నాయక్‌ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

రోటరీ యువజనోత్సవాలలో విద్యాలయ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక శ్రీరాంపురంలోని రోటరీ భవనంలో గత పది రోజులుగా రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ నిర్వహిస్తున్న పలు ప్రతిభా పోటీలలో విద్యాలయ విద్యార్థులు అనేక పతకాలు సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ బొప్పన విజయభాస్కర్ శాంతిలు తెలిపారు.

మాదకద్రవ్యాల రహిత జీవితాన్ని గడపాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గుడివాడ : విద్యార్థులు, యువత, అనే వ్యత్యాసం లేకుండా సమాజంలోని ప్రతి ఒక్కరు మాదకద్రవ్యాల రహిత జీవితాన్ని గడపాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సుఖద దంపతులు కోరారు. శుక్రవారం స్థానిక కైకాల సత్యనారాయణ కళామందిరంలో యాహు, వెనిగండ్ల ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్ధాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. వెనిగండ్ల ఫౌండేషన్ కన్వీనర్ సుఖదతో కలసి ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ డ్రగ్స్ ఏ రూపంలో తీసుకున్న అనర్ధమేనని, మాదకద్రవ్యాల వినియోగం వల్ల నిండు జీవితం సర్వనాశనం అవుతుందన్నారు. విద్యార్థి దశలోనే డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్ధాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితే తమ కలలుగన్న లక్ష్యాలను సాధించవచ్చన్నారు. సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు యాహు సంస్థ ప్రతినిధులు టీ షర్టు, ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్‌రావు, ఎంఈఓలు రజిని, బాలాజీ, యాహు ప్రతినిధులు, ప్రభుకాంత్, దేవరపల్లి వినయ్, రామకృష్ణ, వెనిగండ్ల ఫౌండేషన్ డైరెక్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

విశాలాంధ్ర-ఉయ్యూరు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజారోగ్యానికి ముఖ్యంగా మహిళల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తున్నాయని ఉయ్యూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ ప్రవీణ్ అన్నారు. మహిళల ఆరోగ్యం మెరుగుపరచడానికి భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడు తున్న స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని పెదఓగిరాల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ప్రజారోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా రక్త, బీపీ పరీక్షలు చేయడం, కిచెన్ గార్డెన్ ద్వారా కూరగాయలు, పండ్ల మొక్కలు సంబంధిత పోషకాహార విలువలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి త్రిపురం లక్ష్మీ, బ్యాంక్ ప్రెసిడెంట్ మున్నంగి శ్రీనివాసరెడ్డి, కూటమి నేతలు చాగంటి పోతిరెడ్డి, ఓధూరి సాంబశివరావు, నీటి సంఘం అధ్యక్షులు నాగిరెడ్డి, వైద్యులు నూతక్కి తేజస్విని, బి.ఇంద్రావతి గార్లు, కంతేటి శ్రీనివాస్, నాగార్జున, పి. శివజ్యోతి, పి.ఎన్.జె.కుమారి, దుర్గ, శైలజలు, ఆశావర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

తిరువూరు నగర పంచాయతీ

ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

ఆర్.ఓ.సి నెం.679/2016/ఇ1, తేది: 19-09-2025.

తిరువూరు నగర పంచాయతీ నందు హెల్త్, మెడికల్ & ఫ్యామిలి వెల్ఫేర్ (డి2) డిపార్టుమెంట్ నిధుల నుండి డా॥ వై.యస్.ఆర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ బిల్డింగ్ బ్యాలెన్స్ పనులు చేయుటకు టెండరు పిలువబడమైనది.

సెకండ్ కాల్ టెండర్లు

1) బిడ్ స్వీకరణకు ప్రారంభ తేది : 20-09-2025, సాయంత్రం గం.4:00

2) బిడ్ స్వీకరణకు ఆఖరి తేది : 23-09-2025, సాయంత్రం గం.4:00

సెకండ్ కాల్ టెండర్లు

తిరువూరు నగర పంచాయతీ (బి.పి.యస్-2019 & ఎల్.ఆర్.యస్-2020) బి.పి.యస్ నిధుల నుండి 14వ వార్డు నందు సి.సి రోడ్లు నిర్మాణము పనులు మరియు 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి 13వ వార్డు నందు సి.సి రోడ్లు, 15వ వార్డు నందు సి.సి డ్రెయిన్ నిర్మాణము చేయుటకు టెండర్లు పిలువబడమైనది.

1) బిడ్ స్వీకరణకు ప్రారంభ తేది : 20-09-2025, సాయంత్రం గం 4:00

2) బిడ్ స్వీకరణకు ఆఖరి తేది : 26-09-2025, సాయంత్రం గం 4:00

కావున పై పనుల పూర్తి వివరములకు మరియు డౌన్‌లోడ్ కు www.tender.apeprocurement.gov.in చూడవచ్చును. అని తెలియజేయడమైనది.

కమిషనర్,
తిరువూరు నగర పంచాయతీ.

క్రమశిక్షణ కమ్యూనిస్టు సైనికుడు నూకరాజు

- వర్ధంతి సభలో జీ. కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ:సీపీఐ నగర సమితి నాయకులు పందిరి నూక రాజు క్రమశిక్షణ కలిగిన కమ్యూనిస్టు సైనికుడని పార్టీ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు కొనియాడారు. మొగల్రాజపురం బోయపాటి మాధవరావు కార్యాలయం వద్ద శుక్ర వారం నూకరాజు ప్రథమ వర్ధంతి సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన జీ. కోటేశ్వరరావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి మాట్లాడుతూ యువజన సమైక్య కార్యకర్తగా నూకరాజు పార్టీలో చేరి అంచలంచలుగా పార్టీ నాయకుడిగా ఎదిగి ఈ ప్రాంతం ప్రజల మన్ననలు పొందారన్నారు. ఎరుపు చొక్కా వాలంటరీగా కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొనే వారని గుర్తు చేశారు. ఆయన లేని లోటు, కమ్యూనిస్టు పార్టీకే కాదు ఈ ప్రాంత అభివృద్ధిలో కూడా తీరంలోని లోటని గుర్తు చేశారు. పాత 7 డివి జన్, ప్రస్తుత 6 డివిజన్ సభ్యులుగా కొనసాగుతూ పార్టీ నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో చురుకైన పాత్ర వహిం చారని కొనియాడారు. ఒకప్రక్క పార్టీకి సేవలందిస్తూ విశాలాంధ్ర ముద్రణ సెక్షన్‌లో కూడా కొన్నేళ్లు పాటు సేవలందించి ఉద్యోగుల మన్ననలు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు నక్క వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు ములి సాంబశివరావు, అప్పురబోతు రాము, తాడి పైడయ్య, సంగుల పేరయ్య, కార్యవర్గ సభ్యులు ఇజ్జాడ లక్ష్మి , డివిజన్ పార్టీ డివిజన్ పార్టీ కార్యదర్శులు పడాల కనకారావు, పూసర్ల లక్ష్మణరావు, సహాయ కార్యదర్శులు కాళ్ళ శ్రీనివాసరావు, ఎ అసిరినాయుడు, మాణిక్యం, శాంత, దిచ్చిడి శివ, చుక్కల నానాజీ, పల్లి సత్తిబాబు, బి సత్యవతి, పుసర్ల శ్రీనివాసరావు,రాయవరపు ప్రకాష్, మచ్చా మాల్యాద్రి తదితరులతో పాటు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

టీటీఈ కంపెనీ సీఎస్ఓపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : తాను పని చేస్తున్న కంపెనిలో పని మానివేసి మరోక కంపెనిలో పనికి వెళ్ళినందుకు టీటీఈ కంపెనీలో సి.ఎస్.ఓ గా పనిచేస్తున్న సూర్య ప్రకాష్ రెడ్డి తనను నిర్బందించి తీవ్రంగా కొట్టడంతో పాటు కులం పేరుతో దూషించి చంపేసినా నీకు దిక్కు ఎవరు ఉండరని హెచ్చరించారని దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా తనపైనే రెండు కేసులు పెట్టి దిక్కు ఉన్న చోట చేప్పుకో అంటూ అవహేళన చేశారని తక్షణం ఆ కంపెనీ సి.ఎస్.ఓ గా పనిచేస్తున్న సూర్య ప్రకాష్‌రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోటంతో ఆటు పోలీసు అధికారులై ఉండి కూడా చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్,డీజీపీ లకు విజ్ఞప్తి చేస్తున్నామని ప్రకాశం జిల్లా పుల్లల చెరువు మండలం చిన్న పీఆర్‌సీ తండాకు చెందిన వాగ్యా నాయక్ తెలిపారు. శుక్రవారం గాంధీనగర్ లోని ప్రెస్‌క్లబ్‌లో లంబాడీ బడుగు బలహీన వర్గాల వెల్ఫేర్ సంఘం అధ్యక్షులు డి.మంత్రు నాయక్‌తో కలసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఏర్పేడు టీటీ ఈ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్న తాను అక్కడ పని మానివేసి మరొక కంపెనీలోకి వెళ్లామ న్నారు. మానేసిన కంపెనీ సి.ఎస్.ఓ గా పనిచేస్తున్న సూర్య ప్రకాష్‌రెడ్డి పిలిచి తక్కువ పనివాళ్ళు ఉన్న పుడు మానేస్తావా అంటూ గదిలోకి తీసుకువెళ్ళి బట్టలు విప్పతీసి దారుణంగా కొట్టారన్నారు. అంతే కాకుండా కులం పేరుతో దుర్బషలాడి చంపేసినా ఎవరు తనను ఏమి చేయలేరని హెచ్చరించార న్నారు. దీనిపై పోలీసులకు ఇరత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదన్నారు.తాను వైద్యం కోసం వెళ్ళి తిరిగి వచ్చేసరికి తనపైనే రెండు కేసులు బనాయించారని దీనిపై పోలీసులను ప్రశ్నిస్తే పెద్దవాళ్ళతో పెట్టుకుంటే ఇలానే ఉంటుం దని తనతో సంతకాలు తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ తనకు న్యాయం జరగనిదే, విషయం స్పష్టం కావటంతో ఇక్కడకు వచ్చి ప్రభు త్వం దృష్టికి, రాష్ట్ర డీజీపీ దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతో ఇక్కడకు రావటం జరిగిందన్నారు. ఇప్పటికైన తనకు న్యాయం జరిగేలా అధికారులు కృషి చేయాలని కోరారు.

పూర్ణచందుకు బోయి భీమన్న స్మారక పురస్కారం

- ప్రదానం చేసిన మంత్రి కందుల దుర్గేష్

విశాలాంధ్ర - విజయవాడ: తన రచనల ద్వారా సమాజ రుగ్మతులను ఎత్తిచూపిన మహాకవి, పద్మభూషణ్ పురస్కార గ్రహీత డాక్టర్ బోయి భీమన్న ప్రాతఃస్మరణీయులని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విజయవాడ కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ అధ్యక్షతన నిర్వహించిన డాక్టర్ బోయి భీమన్న 114వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నేడు మనం మానవ హక్కులు, దళిత హక్కుల గురించి మాట్లాడుతున్నామని.. అయితే అసమానతలు తీవ్రంగా ఉన్న రోజుల్లోనే వీటి గురించి బోయి భీమన్న ప్రస్తావించడం గొప్ప విషయం అని అన్నారు. "తెలుగే ప్రాచీనం, తెలుగు కోసం వంటి పరిశోధన గ్రంథాలతో పాటు సాహిత్య, వైజ్ఞానిక రచనలు, 150 కి పైగా రచనలు చేసిన డాక్టర్ జీవీ పూర్ణచందుకు బోయ భీమన్న పురస్కారం ఇవ్వడం భీమన్నకు సరైన నివాళి అని చెప్పారు. అనంతరం జీవి పూర్ణ చందు ను దుశ్శాలువాతో సత్కరించి, రూ. 2 లక్షల నగదు పురస్కారం అందజేశారు. ఆయన రచించిన భువనవిజయం పుస్తకాన్ని ఆవిష్కరించి, బహుమతిగా స్వీకరించారు. సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావు చిత్రించినఅఖండ తాండవం చిత్తరువును(పెయింటింగ్) మంత్రి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, డిఆర్ఓ లక్ష్మీ నరసింహం,సాంస్కృతిక శాఖ సంచాలకులు మల్లికార్జునరావు, జానపద కళలు & సృజనాత్మక అకాడమీ చైర్మన్ వి. గంగులయ్య, బోయి భీమన్న సతీమణి హైమావతి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పోషణతో కూడిన సమాజ నిర్మాణమే లక్ష్యం

విశాలాంధ్ర - పమిడిముక్కల: పోషణతో కూడిన సమాజ నిర్మాణమే లక్ష్య మని ఐసిడిఎస్ సూపర్వైజర్ బి ఉష అందరితో ప్రతిజ్ఞ చేయించారు. మేడూరు శివారు ముదిరాజు పాలెంలో పోషకాహారం మాసోత్సవ కార్యక్ర మాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు పోషణ, సంరక్షణలో పురుషుల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. సరైన పోషణ మెదడు అభివృద్ధికి దోహదపడుతుoదని, పిల్లలకు చిన్నప్పటి నుంచే కాయకూరలు, చిరుధాన్యాలతో చేసిన పదార్థాలు తినిపించాలన్నారు. కార్యక్రమంలో శ్యామల అంగన్వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

బాలికల ఆటల పోటీలలో విద్యార్థుల ఎంపిక



విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండల స్థాయిలో బాలికల విభా గంలో జూనియర్, సీనియర్ విభాగాలలో శుక్రవారం నిర్వహి ంచిన వివిధ రకాల పోటీలలో గెలిచిన విద్యార్థుల వివరాలను పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం ఎల్ పి ఎస్ ఎస్ మనోహరి పేర్కొన్నారు. పీఎం శ్రీ (శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీలలో కబడ్డీ సీనియర్ విభాగంలో హైస్కూల్, జూనియర్ విభాగంలో కాజహైస్కూల్ విద్యార్థినులు విజేతలుగా నిలిచారు. ఖో-ఖోలో కూడా పై పాఠశాలల విద్యార్థినిలు విజేతలుగా నిలి చారు. వాలీబాల్‌లో సీనియర్స్‌లో విన్నర్స్‌గా పెదసనగల్లు హైస్కూలు, రన్నర్స్‌గా మొవ్వ హైస్కూలు విద్యార్థులు నిలిచారు. డివిజన్ స్థాయిలో వివిధ అంశాలలో పోటీకివెళ్లే విద్యార్థులను ఎంపిక చేసినట్లు వివరించారు. ఈమె తోపాటు పి ఈ టి టివి దానారావు పాల్గొన్నారు.

పుష్పరాగకు ఘననివాళి

విశాలాంధ్ర-విజయవాడ: ప్రముఖ కార్మిక నాయకుడు అమరజీవి ఉప్పులేటి ప్రసాదరావు సతీమణి ఉప్పులేటి పుష్పరాగం 8వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. కృష్ణాజిల్లా బందరు గూడెం గ్రామంలో శుక్రవారం పుష్పరాగ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మంది వృద్ధులకు స్టీల్ పాత్రలు, పండ్లు పంచిపెట్టారు. పుష్పరాగ బంధువులు, అభిమానులు, కుమారులు ఉప్పులేటి నేతాజీ, డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్, డాక్టర్ దేవీ ప్రసాద్, సత్యప్రసాద్, సుందర ప్రసాద్, కుమార్తె ఝాన్సీ తదితరులు పుష్పరాగం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కమ్యూనిస్టు ఉద్యమంలో భర్తకు అండగా ఉండి పేద ప్రజల సమస్యల పరిష్కారానికి పుష్పరాగ విశేషకృషి చేశారు. ఆమె సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

విజయవాడ ఉత్సవ్ కార్యక్రమానికి న్యాయవాదులకు పిలుపు

విశాలాంధ్ర-నందిగామ: విజయవాడ ఉత్సవ్ కనక దుర్గమ్మ దసరా ఉత్సవాలలో న్యాయవాదులు అందరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు చలసాని అజయ్ బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏకే భాష న్యాయవాదులను కోరారు. శుక్రవారం స్థానిక బార్ అసోసియేషన్ హాల్ నందు న్యాయవాదులతో వారు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ ఉత్సవ్ కార్యక్రమానికి బార్ న్యాయవాదులందరినీ భాగస్వాములు చేయాలని ఉద్దేశంతో నందిగామ వచ్చామని, నందిగామ న్యాయవాదులు వారికి ఘన స్వాగతం పలికారు. ఎప్పటికీ నందిగామ న్యాయవాదులను మర్చిపోలేమన్నారు. ప్రతి ఒక్కరూ విజయవాడ ఉత్సవ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే నందిగామ న్యాయవాదులకు సహాయ సూచనలు చేయటానికి విజయవాడ బార్ అసోసియేషన్ సభ్యులు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. నందిగామ కోర్టులో ఉన్న పెండింగ్ పనులను పరిష్కారం అయ్యేవరకు తమ వంతు సహకారం అందజేస్తామని బార్ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి నందిగామ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అధ్యక్షత వహించారు. అంతకు ముందు రాష్ట్ర వక్ఫ్ బోర్డు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా ఇటీవల ఎన్నికైన షేక్ కరిముల్లా, జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది ఈశ్వర ప్రగడ జగన్నాథరావును వారి సమ క్షంలో దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో షేక్ ఆజాద్, ఈసీ మెంబర్ కష్టాల శ్రీ చరణ్, న్యాయవాదులు మన్నెం నారాయణరావు, ఈశ్వర ప్రగడ జగన్నాథరావు, మట్ట ప్రసాద్, పింగిలి లక్ష్మీనారాయణ, బండి మల్లికార్జునరావు, దాసరివెంకట్రావు, మంద వజ్రయ్య, షేక్ కరిముల్లా, గింజుపల్లి రమేష్, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, కొమ్మినేని మౌళేశ్వరరావు, కొరకంటి ఎల్లయ్య, శెట్టి వెంకటేశ్వరరావు,కొమ్మవరపు రాధాకృష్ణ, నూతక్కి తారా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ శాఖ ఈఈ రాంబాబుకు షోకాజ్ నోటీసులు

- విధి నిర్వహణలో అలసత్వంపై కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆగ్రహం

విశాలాంధ్ర-విజయవాడ: అత్యంత ప్రతిష్టాత్మకంగా విజయవాడలో జరిగే దసరా మహోత్సవాల ఏర్పాట్ల పర్యవేక్షణలో అలసత్వం ప్రదర్శించినందుకు దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబుపై జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయం నుండి షోకాజ్ నోటీసులు ఇంజనీర్‌కు జారీ చేశారు. వీఎంసీకి సమీపంలోని కేశఖండన ప్రాంతంలో తెల్లని వస్త్రంతో సీలింగ్ వేయాలని, అదేవిధంగా హోల్డింగ్ ఏరియా కంపార్ట్‌మెంట్ ఎత్తును ఆరు అడుగుల వరకు పెంచాలని గతంలో కలెక్టర్ అధికారులకు ఆదేశాలిచ్చారు. అయితే మహోత్సవాలకు సంబంధించి నిరంతర పర్యవేక్షణలో భాగంగా కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించిన సమయంలో గతంలో ఇచ్చిన స్పష్టమైన సూచనలు పాటించడంలో దేవస్థానం విభాగం డౌన్ హిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విఫలమైనట్లు గుర్తించారు. ఇది జిల్లా పరిపాలనకు విఘాతం కలిగిస్తోందంటూ షోకాజ్‌నోటీసు జారీచేశారు. రెండు రోజుల్లోపు లిఖిత పూర్వక వివరణ సమర్పించాలని, విధి నిర్వహణలో అలసత్వానికి చర్యలు ఎందుకు తీసుకోకూడదో తెలియజేయాలని ఆదేశించారు. నిర్ణీత సమయంలోపు వివరణ అందకపోతే, అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఎంపీడీవోగా ఆనందకుమారి

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి ఎంపీడీ వోగా ఎం.ఎం.ఆనంద కుమారి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కంచికచర్ల ఏవోగా పనిచేస్తున్న ఆనందకుమారి పదోన్నతిపై చల్లపల్లి ఎం పీడీవోగా వచ్చారు. చల్లపల్లిలో పనిచేసిన డా. ఎ.వి. రమణ డీఎల్డీవోగా పదోన్నతిపొందారు. ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన ఆనందకుమారిని కార్యాలయ సూపరింటెండెంట్ అతావుల్లా, పీఆర్ ఏఈ బొప్పన శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ శ్యాంసన్, జూనియర్ అసిస్టెంట్ ప్రసన్నలక్ష్మి, టైపిస్ట్ పూసపాటి బ్రహ్మానందరావు, కార్యదర్శులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

ఆలయానికి 5 సెంట్లు భూమి వితరణ

విశాలాంధ్ర-పెదపారుపూడి :మండలంలోని యలమర్రు గ్రామానికి చెందిన చెరుకూరి రమేష్, సరోజిని దంపతులు సీతారామ ఆలయానికి తమ సొంత భూమి ఐదు సెంట్లు ఆలయ అభివృద్ధి కోసం వితరణగా అందించి నట్లు అభయాంజనేయ స్వామి ట్రస్ట్‌బోర్డు చైర్మన్, సీతా రామా ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ సూరపనేని వెంకట సత్య నారాయణ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. సూరప నేని మాట్లాడుతూ దాతలు ఇచ్చిన స్థలములో గ్రామ ప్రము ఖుల సహకారంతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి ఆలయానికి ఆదాయం వచ్చే విధంగా ప్రణాళిక తయారు చేసి నిర్మిస్తామని తెలిపారు.

అక్టోబర్ 12న రాష్ట్ర కురుబ, కురువ, కురుమ సంఘం వార్షికోత్సవ వేడకలు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ, కురువ, కురుమ సంఘం 10వ వార్షికోత్సవంతో పాటు సౌత్ ఇండియా ఓబిసి సెమినార్‌ను అక్టోబర్ 12న తాడేపల్లిలోని సిఐఎస్ఆర్ కళ్యాణ మండపంలో పెద్దఎత్తున నిర్వహిస్తున్నామని సంఘం గౌరవ అధ్యక్షులు తట్టి అర్జునరావు, రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఇతర నాయకులతో కలసి వార్షికోత్సవానికి సంబంధించిన గోడపత్రిక లను ఆవిష్కరించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో సగానికి పైగా ఉన్న ఓబీసీలు రాజకీయంగా వెనుకబడి ఉండ టంతో రాజ్యాధికారానికి దూరం అవుతున్నారన్నారు. అతి కొద్ది మంది మాత్రమే రాజకీయాల్లో ప్రస్తుతం రాణిస్తున్నారన్నారు. రాజ్యాధికారమే లక్ష్యంగా కలిసి పని చేయాలని పిలుపునిస్తున్నామన్నారు. తమ సంఘం ద్వారా బీసీలందరూ ఒకరి కొకరు సహాయ సహకారాలు అందించుకోనే విధంగా కృషి విద్య, ఉద్యోగ, రాజకీయంగా మన హక్కులు సాధించుకుని అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామ న్నారు. అందులో భాగంగానే సంఘం వార్షికోత్సవంతో పాటు సౌత్ ఇండియా ఓబిసి సెమినార్‌ను అక్టోబర్ 12వ పెద్ద ఎత్తున నిర్వహిస్తు న్నామని దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి కేంద్ర,రాష్ట్ర మంత్రులుఇతర బీసీ సంఘాల నాయకులు తరలి వస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నామన్నారు. పశికారి శివ, కాటమయ్య, అనిల్, దివిటి సోమశేఖర్, విటల్ గౌడ్ పాల్గొన్నారు.

సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

విశాలాంధ్ర-గన్నవరం : ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సహాయ కుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నాయకులు చిలక వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం ఉంగుటూరు మండలం ఎమ్మార్వో కార్యాలయంలో రెండో రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సహాయకుల పని భారం తగ్గించాలని అర్హత కలిగిన నాయకులను ప్రమోషన్ ఇవ్వాలని సహాయకులను కార్యాలయంలో వాచ్మెన్ గాను వివిధ పనులకు వాడుకుంటున్నారు తప్ప మా సమస్యలు పరిష్కరించటం లేదని వారు ఆరోపించారు.

దేవరపల్లికి మ్యాన్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు

విశాలాంధ్ర-చల్లపల్లి : తెలంగాణకు చెందిన ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విశేష సేవలందిస్తున్న వ్యక్తులకు ఇచ్చే డా.దాసరి నారాయణరావు స్మారక అవార్డును ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి సురేష్‌బాబుకు అందించారు. శనివారం హైదరాబాద్ హిమాయత్ నగర్‌లో జరిగిన కార్యక్రమంలో మ్యాన్ ఆఫ్ హ్యుమానిటీ అండ్ ఎక్స్ లెన్స్ 2025 అవార్డును సురేష్ బాబుకు అందించి సన్మానించారు. ఉద్యోగసంఘ నేతగా, సామాజిక సమస్యల పరిష్కారానికి సురేష్ బాబు కృషిచేస్తున్న నేపథ్యంలో ఆయనను విశిష్ట అతిథిగా ఆహ్వానించి అవార్డుతో సత్కరించారు. ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ఆలూరి విల్సన్, ప్రధాన కార్యదర్శి డా.ఎన్.ఇందిర, గౌరవ అధ్యక్షురాలు డా. పివిపి. అంజనీకుమారిల ఆధ్వర్యంలో అవార్డు ప్రధానం చేశారు.

చెత్త రహిత దేశంగా సహకరించాలి: డీఆర్ఎం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : చెత్త రహిత దేశం లక్ష్యానికి ప్రతి పౌరుడు, ఉద్యోగి తమవంతు సహకరించాలని డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) మోహిత్ సోనాకియా పిలుపునిచ్చారు.'స్వచ్ఛతా హీ సేవా' ప్రచారం భాగంగా శుక్ర వారం రైల్వే స్టేషన్ సమీపంలోని చారిత్రాత్మక క్లాక్ టవర్ నుండి డిఆర్ఎం జెండా ఊపి ప్రారంభించారు. కాల్టెక్స్ రోడ్, ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డు, రైల్వే హెల్త్ యూనిట్ రోడ్డు మీదుగా 1.7 కి.మీ పొడవునా స్వచ్ఛతపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. డీఆర్ఎం మాట్లాడుతూ అక్టోబర్ 2న జరుపుకునే మహాత్మా గాంధీ జయంతి యొక్క శాశ్వత ప్రాముఖ్యతను ప్రతిబింబించారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2014లో ప్రారంభించబడిన స్వచ్ఛ భారత్‌మిషన్, పరిశుభ్రమైన, స్వావలంబన భారతదేశం కోసం దేశ దార్శనికతను ప్రతిబింబిస్తుందన్నారు.ఈ మిషన్ దేశవ్యాప్తంగా చురుకుగా అమలు చేయబడుతోంది. పౌరులు పరిశుభ్రత, పౌర బాధ్యత విలువలను నిల బెట్టడానికి స్ఫూర్తినిస్తుందన్నారు. చెత్త రహిత దేశం లక్ష్యానికి ప్రతి పౌరుడు,ఉద్యోగి సహకరించాలన్నారు. చెత్త వేయకుండా, చెత్తబుట్టలను బాధ్యతా యుతంగా ఉపయోగించకుండా ఉండటం మంచిది కాదన్నారు.గాంధీజీ స్వచ్ఛ భారతదేశం కలను సాకారం చేసుకోవడానికి సమిష్టి చర్య తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వాకథాన్‌ను ప్రతి ఒక్కరూ శారీరక శ్రమగా మాత్రమే కాకుండా, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం వైపు మన ఉమ్మడి ప్రయాణానికి చిహ్నంగా చూడాలన్నారు. విజయవాడ డివిజన్ పరిధిలోని అన్ని రైల్వే స్టేషన్లలో పరిశుభ్రత, పారిశుధ్యం యొక్క ఉన్నత ప్రమాణాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. సరైన వ్యర్థాలను పారవేయడం ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి ప్రయాణి కులకు అవగాహన కల్పించడానికి అవగాహన ప్రచారాలను నిర్వహిస్తున్నారు. ఈ వాకథాన్‌లో అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ (ఆపరేషన్స్) శ్రీనివాసరావు కొండా,న్ని బ్రాంచ్ అధికారులు,రైల్వే ఉద్యోగులు, స్కౌట్స్ అండ్ గైడ్స్, జాక్ & జిల్ స్కూల్, కేంద్రీయ విద్యాలయ స్కూల్(విజయవాడ) నుండి వాలంటీర్లు పాల్గొన్నారు.

దేశంలోనే అత్యంత అందమైన నగరం అమరావతి

-ప్రాపర్టీ షోను ప్రారంభించిన ఎంపీ కేశినేని, ఎమ్మెల్యే గద్దె

విశాలాంధ్ర-విజయవాడ: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతి రాజధాని దేశంలోనే అత్యంత అంద మైన నగరంగా మారనుందని విజయవాడ ఎంపీ కేశినేని శివ నాథ్ తెలిపారు. నగరంలోని ఎ కన్వెన్షన్ సెంటర్లో నారెడ్కో ఆధ్వర్యంలో అమరావతి ప్రాపర్టీ షోను శుక్రవారం ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ప్రారంభించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ నారెడ్కో ఆధ్వర్యంలో అమరావతి ప్రాపర్టీ షో నిర్వహించడం సంతోషకరమని, సొంతింటి కలను సాకారం చేసుకోవాలనుకునే వారికి ఇది ఒకఅద్భుతమైన వేదికగా ఉపయో గపడుతుందని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ రంగానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఇప్పటికే నాలా చట్టంలో బిల్డర్లకు సౌలభ్యం కల్పించేలా మార్పులు చేశామని గుర్తుచేశారు. రియల్ ఎస్టేట్ రంగం వేలాదిమందికి ఉపాధి కల్పించడమే కాకుండా దేశ జీడీపీలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన చెప్పారు. ఈ రంగానికి సంబంధించి ఏవైనా సమస్యలు వస్తే అవి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తాను ఎల్ల ప్పుడూ కృషి చేస్తానని ఎంపీ భరోసా ఇచ్చారు. నారెడ్కో ఏపీ ప్రెసిడెంట్ గద్దె చక్రధర్,నారెడ్కో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ పరుచూరి కిరణ్, నారెడ్కో ఏపీ సెక్రటరీ మామిడి సీతారామయ్య, నారెడ్కో సెంట్రల్ జోన్ ప్రెసి డెంట్ సందీప్ మండవ, నారెడ్కో సెంట్రల్ జోన్ సెక్రటరీ ఎస్.వి. రమణ, నారెడ్కో సెంట్రల్ జోన్ కోశాధికారి పి.వి.కృష్ణ, నారెడ్కో సెంట్రల్ జోన్ ఆర్గనైజింగ్ సెక్ర టరీ వి.వంశీ కృష్ణ, నారెడ్కో సెంట్రల్ జోన్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ జి.హరి ప్రసాద్ రెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

దసరా మహోత్సవాల ఏర్పాట్ల పర్యవేక్షణ

- హోల్డింగ్ ప్రాంతాల పరిశీలించిన కలెక్టర్ జి లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: భక్తులకు ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా దసరా మహోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ డా॥ జి.లక్ష్మీశ తెలిపారు.ఈ నెల 22న ప్రారంభ మయ్యే దసరా మహోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్ల నిరంతర పర్యవేక్షణలో భాగంగా కలెక్టర్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్య టించి ఏర్పాట్లను పరిశీలించారు. 15 లక్షల మందికి పైగా భక్తులు వచ్చే అవకాశమున్నందున అందుకు తగ్గట్లు చేసిన ఏర్పాట్లలో ఎక్కడా లోపాలు లేకుండా అధికారులకు దిశానిర్దేశం చేశారు. మూలా నక్షత్రం రోజున అధిక సంఖ్యలో వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. హోల్డింగ్ పాయింట్లతో పాటు కేశఖండనశాల, స్నాన ఘట్టాలు, క్యూ లైన్లు, పార్కింగ్, భద్రత ఇలా ప్రతి విషయాన్నీ క్షుణ్ణంగా పరిశీలించారు. గిరి ప్రదర్శనతో ముడిపడిన అంశాలనూ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఆయా మార్గాలను పరిశీలించారు.

పారిశుధ్య కార్మికులకు రవాణా సదుపాయం కల్పించాలి

- సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్): విజయవాడ ప్రాంతం రాజధాని కావడంతో నిత్యం అనేక వీఐపీ కార్యక్రమాలు జరుగుతున్నాయని, వీటి నిర్వహణ కోసం నగర పాలక సంస్థలోని సిల్ట్ కార్మికులను వినియోగించుకుంటున్నారని వీరందరినీ కిలోమీటర్ల మేర డ్యూటీల పేరుతో తిప్పుతున్నారని వీరికి రవాణా సదుపాయం కల్పించాలని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విజయ వాడ భవానీపురం పున్నమిఘాట్‌లో మున్సిపల్ కార్మికు లతో సమావేశం నిర్వహించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆసుల రంగనాయకులు, ఏఐటీయూసీ నగర ప్రధానకార్యదర్శి మూలి సాంబశివ రావు, విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియర్ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా, అధ్యక్షులు ఎస్‌బీ.ఎస్, చలం, సహాయ కార్యదర్శి తుపాకుల ప్రతాప్, గౌరవ అధ్యక్షులు జక్కి జెమ్స్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి కాంట్రాక్ట్ కార్మికులకు పారిశుధ్య కార్మికులకు అందరికీ కూడా కనీస వేతనం రూ.36వేలు చెల్లించాలన్నారు. కానీ కార్మికుల ఇబ్బందు లను దృష్టిలో పెట్టుకోకుండా, వారి శ్రమను దోచుకునే విధంగా ప్రస్తుత ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయన్నారు. సమాన పనికి సమాన వేతనం ప్రకారం మున్సిపల్ కార్మి కులు జీతాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించే ఏఐటీయూసీ ఎప్పుడూ కార్మికుల పక్షాన నిలబడుతోందన్నారు.

స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టాలి

- కలెక్టర్ డీకె. బాలాజీ

విశాలాంధ్ర -బ్యూరో మచిలీపట్నం : నగరంలోని మీకోసం సమావేశ మంది రంలో శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ, జిల్లా పరిషత్ సీఈఓ కన్నమనాయుడు, జిల్లా పంచా యితీ అధికారి జే. అరుణ కలిసి స్వచ్ఛ తాహి సేవ కార్యక్రమం పై జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం కేవలం గ్రామ పంచాయి తీలు, మున్సిపాలిటీలకు మాత్రమే సంబంధించినది కాదని అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో కలిసికట్టుగా చేపట్టి వచ్చే అక్టోబర్ 2వ తేదీ వరకు విజయవంతంగా నిర్వహించాలన్నారు. మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు డివిజనల్ స్థాయి అభివృద్ధి అధికారులు నేతృత్వం వహించి సజావుగా ఈ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్చత ప్రతిజ్ఞలు, ర్యాలీలు, మానవహారాలు, సామూహిక పరిశుభ్రత కార్యక్రమాలు, తల్లి పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం, కార్యాల యాలు, సంస్థలు, పాఠశాలలు, భవనాల పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాల న్నారు. అన్ని గ్రామాల్లో తాగునీటి నిర్మాణాలను పరిశుభ్రం చేయాలని, విద్యార్థుల చేత వ్యర్థాల నుండి కళాకృతులను తయారు చేసే కార్యశాలను ఏర్పాటు చేయాలని, వారికి బహుమతులు ఉంటాయని,అలాగే మొక్కలు విరివిగా నాటే కార్యక్రమాలను ఆర్డబ్ల్యుఎస్, విద్య, అటవీ శాఖలు నిర్వహించాలన్నారు. గోడలపై రంగుల చిత్రాలను వేయించడం, మార్కెట్లు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ప్రార్థనా మందిరాల వద్ద స్వచ్ఛతకు ముందు, తర్వాత ఎలా ఉన్నాయనే ఫోటోలను అప్లోడ్ చేయాల న్నారు. పారిశుధ్య కార్మికుల వివరాలు సేకరించి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల పథకాల లబ్ది వారికి దక్కేలా చూడాలని, కార్మికులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, మచిలీపట్నం, గుడివాడ ఆసుపత్రుల్లో ఎన్టీఆర్ వైద్య సేవకింద షెడ్యూల్ ప్రకా రం వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్సలు చేయించాలన్నారు. పారిశుధ్యకార్మికులకు జీవిత భీమా,ప్రమాద భీమా వంటి సౌకర్యాలు లేనివారికి కల్పించాలని అన్నారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమా లను విస్తృతంగా వ్యాప్తి చేయడానికి ఫేస్‌బుక్, ట్విట్టర్ ఎక్స్ వంటి మాధ్య మాల్లో మండలానికి ఒక ఖాతాను తెరుచుకొని కార్యక్రమాల ఫోటోలను వివరాలను అప్లోడ్ చేయాలని, ప్రభుత్వ కార్యాలయాలు చెత్తా చెదారాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలెక్టరేట్‌లో ఒక సురక్షితమైన మంచినీటి శుద్ధి కేంద్రాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామని, అన్ని కార్యాలయాలు వారికి కావలసిన మంచినీటిని తీసుకోవాల న్నారు. ఈ సమావేశంలో డ్వామా, డీఆర్‌డీఏ పీడీలు శివప్రసాద్, హరిహర నాథ్, జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, మచిలీపట్నం, గుడివాడ, తాడిగడప మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, మనోహర్, నజీర్,జిల్లా వ్యవసాయఅధికారి పద్మావతి, డిఈఓ పివిజె.రామారావు, డిఎంహెచ్ ఓ డా.ఎ. వెంకట్రావు, సర్వే భూరికార్డుల ఏడి జోషిలా, డిటిడబ్ల్యుఓ ఫణిదూర్జటి, దేవాదాయ శాఖ ఏసి సాంబశివరావు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

హసీమ్ బేగ్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్ట ర్‌గా డాక్టర్ హసీమ్ బేగ్ నియమితులైన సందర్భంగా గౌసియా మస్జిద్ కమిటీ ఆధ్వ ర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానిం చారు. కమిటీ సభ్యులు, స్థానిక ముస్లిం పెద్దలు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై డాక్టర్ హసీమ్ బేగ్‌ని శాలువా కప్పి గజమాలతో సత్కరించారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న పథకాల అమల్లో డాక్టర్ హసీమ్ బేగ్ నియామకం ఒక చారిత్రాత్మక నిర్ణయమని అభిప్రా యపడ్డారు. విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, రుణాలు, వ్యాపార ప్రోత్సాహక పథకాల ద్వారా మైనార్టీ యువతకు నూతన అవకాశాలు కల్పించేందుకు ఆయన విశేష కృషి చేస్తారని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత డాక్టర్ హసీమ్ బేగ్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఎంపీ బాలసౌరి, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు పార దర్శకత, సమర్పణ, సేవా భావంతో పని చేస్తానని తెలిపారు. మైనార్టీల అభివృద్ధి కోసం ప్రతి పథకం నిజమైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేయడం తన ప్రధాన లక్ష్యమన్నారు. గౌసియా మస్జిద్ కమిటీ చేసిన సన్మానం తనకు మరింత బాధ్యతను గుర్తు చేసిందని, మైనార్టీ సంక్షేమంలో మంచి మార్పులు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గుల్జార్, మసీదు ప్రెసిడెంట్ సర్దారి, వైస్ ప్రెసిడెంట్ హబ్బు, సెక్రెటరీ ఇక్బాల్, ట్రెజరర్ మునీర్, ముస్లిం పెద్దలు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు పెడన శ్రీ బి.ఎన్. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాబ్ మేళా

విశాలాంధ్ర - బ్యూరో మచిలీపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఈ నెల 20వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు పెడన లోని శ్రీ బి ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహిం చనున్నట్లు జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ శుక్రవారం తెలిపారు. ఈ జాబ్ మేళా లో జోయాలుక్కాస్ జ్యువెలరీ, జెసి గ్రాఫిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, మెడ్‌ప్లస్ హెల్త్ సర్వీసెస్ లిమిటెడ్, వరుణ్ మోటార్స్, మోహన్ స్పింటెక్స్ ఇండియా ప్రైవేట్‌లిమిటెడ్ అపోలో ఫార్మసీ, పేటీఎం, నవత రోడ్ ట్రాన్స్‌పోర్ట్, కురాకు ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్‌లిమిటెడ్ ర్యాపిడో, కేన్స్ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ ప్రైవేట్‌లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని ఉపాధి అధికారి డిజిగ్నేటెడ్ ఆఫీ సర్ డి. విక్టర్ బాబు మరియు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా. పి. నరేష్ కుమార్ తెలిపారు. ఈ కంపెనీలలో ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, ఫార్మసి పూర్తి చేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపికైన వారికి మంచి వేతనం, ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, సెప్టెంబర్ 20న నిర్వహించబోయే ఈ జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థు లకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి మరియు తగిన అర్హత కలిగిన అభ్యర్థులు సదరు జాబ్ మేళాకు రెజ్యూమ్ తో లేదా బయోడేటా ఫోరమ్‌లతో పాటు ఆధార్, ఆధార్ లింక్ అయిన ఫోన్ నెంబర్, పాన్, సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 8897772488, 9966489796 నంబర్లను సంప్రదించాలని కలెక్టర్ డీకె. బాలాజీ తెలిపారు.

ఎయిరో సైట్ డిజైనర్‌ను విడుదల చేసిన గోడాడీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రపంచవ్యాప్తంగా ఉన్న చిన్న వ్యాపారాల కోసం వర్డ్‌ప్రెస్‌తో ఆన్‌లైన్‌లో వ్యాపారాన్ని తీసుకురావడం ఇప్పుడు మరింత సులభం, వేగవంతం అయ్యింది. గోడాడీ తన కొత్త ఏఐ ఆధారిత వెబ్‌సైట్ బిల్డర్ గోడాడీ ఎయిరో సైట్ డిజైనర్‌ను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసింది. ఇది కేవలం ఒక చిన్న సంభాషణ ఆధారంగా పూర్తి వర్డ్‌ప్రెస్ సైట్‌ను నిర్మిస్తుంది. గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సర్వే ప్రకారం, 80 శాతం చిన్న వ్యాపార యజమానులు రాబోయే 12 నెలల్లో తమ చిన్న వ్యాపారాలు పెద్ద వ్యాపారాలతో పోటీపడటానికి ఏఐ సహాయపడుతుందని అంగీకరిస్తున్నారు. ఇంకా, భారతీయ చిన్న వ్యాపార యజమానులు ఏఐ సాధనాలను ఉపయోగించడం ద్వారా వారానికి 15 గంటలు ఆదా చేస్తున్నారని అంచనా వేస్తున్నారు. ఇది వారి వెబ్‌సైట్ నిర్మాణ అవసరాలకు ఎయిరో సైట్ డిజైనర్‌ను ఒక గొప్ప సాధనంగా చేస్తుంది. "వర్డ్‌ప్రెస్ సైట్‌ను వేగంగా లైవ్‌లోకి తీసుకురావడానికి, కోడ్ రాయడం, టెంప్లేట్‌లతో గడపడం ఒక పాత పద్ధతి" అని గోడాడీ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ సీనియర్ డైరెక్టర్ సెర్గెజ్ గ్రివ్‌కోవ్ అన్నారు. "మీరు మీ వ్యాపారాన్ని ఒక వాక్యంలో వివరించగలిగితే, ఎయిరో సైట్ డిజైనర్ దానిని పేజీలు, కంటెంట్, చిత్రాలుగా మారుస్తుంది. తద్వారా మీరు నిమిషాల్లో ప్రచురించి, మీ సమయాన్ని ముఖ్యమైన పనులపై కేటాయించవచ్చు" అని ఆయన పేర్కొన్నారు.

400 మిలియన్ల పరికరాలకు అందుబాటులోకి సామ్‌సంగ్ గెలాక్సీ ఏఐ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈ ఏడాది చివరి నాటికి ప్రపంచ వ్యాప్తంగా 400 మిలియన్ల పరికరాలకు గెలాక్సీ ఏఐ తీసుకురానున్నట్లు సామ్‌సంగ్ ప్రకటించింది. 2024లో, ప్రపంచంలోని మొట్టమొదటి ఏఐ ఫోన్, గెలాక్సీ ఎస్24 సిరీస్‌ను సామ్‌సంగ్ విడుదల చేసింది. ఇది ఏఐ ఆవిష్కరణకు మార్గం సుగమం చేసింది. అప్పటి నుండి మల్టీమోడల్ ఇంటెలిజెన్స్‌ను అభివృద్ధి చేయడం ద్వారా సామ్‌సంగ్, తమ మొబైల్ ఏఐ పర్యావరణ వ్యవస్థను విస్తరించింది. వేరబుల్స్, టాబ్లెట్‌లు, పిసిలు, అంతకు మించిన ఉత్పత్తులలో ఏఐని మిళితం చేసింది. ఇటీవల విడుదల చేసిన గెలాక్సీ జెడ్ సిరీస్, వన్ యుఐ 8 ద్వారా సామ్‌సంగ్ అత్యంత మెరుగైన ఫీచర్లను చేర్చడంతో గెలాక్సీ ఏఐని మరింత మంది వినియోగదారుల చెంతకు తీసుకువచ్చింది.

సామ్సంగ్ నుంచి గెలాక్సీ ఎస్25 ఎఫ్ఈ, గెలాక్సీ బడ్స్3 ఎఫ్ఈ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్సంగ్, వ్యక్తిగతీకరించిన ఏఐ అనుభవాలు, ఏఐ ఆధారిత ఫోటోగ్రఫీ, ఎడిటింగ్ సాధనాలతో గెలాక్సీ ఎస్25 ఎఫ్ఈ, గెలాక్సీ బడ్స్3 ఎఫ్ఈలను ప్రారంభించినట్లు ప్రకటించింది. శక్తివంతమైన పనితీరు, దీర్ఘ కాలం ఉండే 4900 ఎంఏహెచ్ బ్యాటరీ, మెరుగైన ఆర్మర్ అల్యూమినియం ఫ్రేమ్‌తో నిండిన గెలాక్సీ ఎస్25 ఎఫ్ఈ, సున్నితమైన గేమింగ్ కోసం పెద్ద వేపర్ ఛాంబర్‌తో కూడా వస్తుంది. 120 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్‌తో కూడిన 6.7 అంగుళాల డైనమిక్ అమోలెడ్ 2 ఎక్స్ డిస్‌ప్లే సున్నితమైన, లీనమయ్యే విజువల్స్‌ను అందిస్తుంది. గెలాక్సీ బడ్స్3 ఎఫ్ఈ గెలాక్సీ ఏఐ, మెరుగైన ఆడియో టెక్, ఐకానిక్ బ్లేడ్ డిజైన్‌ల ఉత్తేజకరమైన కలయికతో వస్తుంది. ఇది వినియోగదారులను గెలాక్సీ ఎకోసిస్టమ్‌లోకి అడుగుపెట్టి, మెరుగైన జీవనం, ఆరోగ్యాన్ని ఆస్వాదించడానికి అనుమతిస్తుంది. అధునాతన యాక్టివ్ నాయిస్ క్యాన్సిలింగ్‌తో సహప్రధాన ఆవిష్కరణలు, మెరుగుదలలను పొందింది. అదే సమయంలో మెరుగైన కాల్ క్వాలిటీ, బ్యాటరీ లైఫ్ సౌకర్యాన్ని అందిస్తుంది.

ఇన్‌స్టామార్ట్ క్విక్ ఇండియా మూవ్‌మెంట్ 2025 ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు వేగవంతమైన సేల్, ఇన్‌స్టామార్ట్ క్విక్ ఇండియా మూవ్‌మెంట్ 2025 ఇప్పుడు స్విగ్గీ, ఇన్‌స్టామార్ట్ యాప్‌లలో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతోంది. %వవ% నెల 19 నుంచి 28 వరకు, వినియోగదారులకు 10 రోజుల పాటు 50-90 శాతం వరకు అద్భుతమైన ఆదాలను, మెరుపు వేగంతో డెలివరీని, పండుగ ఉత్సాహాన్ని అందిస్తోంది. వినియోగదారులు వివిధ కేటగిరీల్లో భారీ డిస్కౌంట్లు, హాటెస్ట్ లాంచ్‌లు, అగ్రశ్రేణి బ్రాండ్‌ల నుండి పండుగ డీల్స్‌ను ఆశించవచ్చు. అన్నీ 10 నిమిషాల్లో డెలివరీ చేయబడతాయి. 50 వేలకు పైగా ఉత్పత్తులను ఆఫర్ చేస్తూ, ఇన్‌స్టామార్ట్ ఈ సీజన్‌లోని అతిపెద్ద ఆఫర్‌లకు క్విక్ కామర్స్ వేగం, సౌలభ్యాన్ని తీసుకురావడం ద్వారా పండుగ షాపింగ్‌ను పునర్నిర్వచిస్తోంది. పెద్ద గాడ్జెట్‌ల నుండి పండుగకు సిద్ధంగా ఉండే నిత్యావసరాల వరకు, క్విక్‌ఇండియా మూవ్‌మెంట్ సేల్‌లో ఆపిల్, వన్‌ప్లస్, జెబిఎల్, మార్షల్, లోరియల్ ప్యారిస్, డికెథ్లాన్, బార్బీ, లెగో, డోవ్ వంటి బ్రాండ్‌లు ఉంటాయి.

సుందరయ్య నగర్ కట్ట విస్తర్ణ పనులు శరవేగంగా జరగాలి

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : సుందరయ్య నగర్ కట్ట విస్తర పనులు శరవేగంగా జరగాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. కమిషనర్ నగర పర్యటనలో భాగంగా స్థానిక అజిత్‌సింగ్ నగర్, పైపుల రోడ్డు, సుందరయ్య నగర్ కట్ట, ధర్నాచౌక్ ప్రాంతాల్లో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య నగర్ కట్ట విస్తర్ణ పనులు శరవేగంగా జరగాలని, మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రస్తుతం ఉన్న 60 అడుగుల రోడ్డును 80 అడుగుల రోడ్డుగా మారుస్తున్న సందర్భంగా 20 అడుగుల విస్తర్ణానికి గురై 240 ఇళ్ల నివేదికను రెవెన్యూ శాఖకి సమర్పించాలని, వెరిఫికేషన్ తర్వాత రెవెన్యూ శాఖ నుండి వచ్చే జాబితా ఆధారంగా ఇళ్లను కేటాయించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ధర్నాచౌక్ వద్ద గల అన్న క్యాంటీన్‌ను పరిశీలించి అన్న క్యాంటీన్‌ఉన్న ప్రజలతో మాట్లాడి, వారితో అక్కడున్న వసతులు ఎలా ఉన్న ఇటువంటి అంశాలపై వారితో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన ఆయన అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎలాంటి మరమ్మతులు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

రూ. 9899 ప్రారంభ ధరతో సామ్సంగ్ గెలాక్సీ ఏ06 5జీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పండుగ సీజన్‌కు ముందు గెలాక్సీ ఏ06 5జి స్మార్ట్‌ఫోన్‌పై మునుపెన్నడూ చూడని ధరను ఏ06 5జి ప్రకటించింది. ఈ పరిమితకాల ఆఫర్‌లో భాగంగా గెలాక్సీ ఏ06 5జి కేవలం రూ. 9899కే అందుబాటులో ఉంటుంది. ఫీచర్ ఫోన్ లేదా 4జీ స్మార్ట్‌ఫోన్ నుండి గెలాక్సీ ఏ06 5జికి అప్‌గ్రేడ్ కావాలనుకునే వినియోగదారులకు ఈ డీల్ సరైన అవకాశాన్ని అందిస్తుంది. ఇది సరసమైన ధరలో పూర్తి 5జీ అనుభవాన్ని అందిస్తుంది. అదనంగా, పండుగ డీల్‌లో భాగంగా, గెలాక్సీ ఏ06 5జి కొనుగోలు చేసే వినియోగదారులు రూ. 1399 విలువైన సామ్సంగ్ 25 వాట్స్ ట్రావెల్ అడాప్టర్‌ను కేవలం రూ. 299కే పొందుతారు. మరింత సరసమైన ధరను కోరుకునే వినియోగదారులు నెలకు కేవలం రూ. 909 చెల్లించి స్మార్ట్‌ఫోన్‌ను సొంతం చేసుకోవచ్చు.

రూ 12,999లకే మోటరోలా టాబ్లెట్

విశాలాంధ్ర-విజయవాడ: మొబైల్ టెక్నాలజీలో ప్రపంచ అగ్రగామి, భారతదేశ ప్రముఖ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ అయిన మోటరోలా, భారతదేశంలో తన ఎకోసిస్టమ్ పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరించేందుకు, ఈరోజు సరికొత్త మోటో ప్యాడ్ 60 ఎన్ఈవోను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. వినోదం, సృజనాత్మకత, ఉత్పాదకతను సజావుగా మిళితం చేయడానికి రూపొందించబడిన ఈ టాబ్లెట్, 90శాతం రిఫ్రెష్ రేట్‌తో కూడిన ఏకైక 11. 2.5 డిస్‌ప్లేతో తన విభాగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుంది. సులభమైన ఫైల్ బదిలీ, స్క్రీన్ షేరింగ్, క్రాస్ డివైస్ కంట్రోల్ కోసం అధునాతన స్మార్ట్ కనెక్ట్ ఫీచర్ ద్వారా శక్తివంతం. మీడియాటెక్ డైమెన్సిటీ 6300 , 5శాతం ప్రాసెసర్‌తో వస్తుంది. ఇది మల్టీ టాస్కింగ్, స్ట్రీమింగ్, గేమింగ్, మరిన్నింటికి సున్నితమైన పనితీరును అందిస్తుంది. అన్నీ ప్రీమియం పాంటోన్-క్యూరేటెడ్ బ్రాంజ్ గ్రీన్ డిజైన్‌లో చుట్టబడి ఉంటాయి.

జాతీయ రహదారిపై ఢీకొన్న రెండు కార్లు



విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలం నిడుమోలు జాతీయ రహదారిపై బందరు వైపు వెళ్తున్న వాహనాన్ని మరొక వాహనం ఢీకొనడంతో ఆ వాహనాలు రెండు పూర్తిగా దెబ్బ తిన్నాయి. దీనిలోఒకరికి స్వల్ప గాయాలు అవ్వడంతో మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ ప్రమాదంకు సంబంధించిన సమాచారం. హైదరాబాదు నుంచి భీమవరం వెళ్తున్న వాహనం (కారు) ఘంటసాల మండలంఅచ్చెంపాలెం నుంచి మచిలీపట్నం కు వెళ్తున్న కారును నిడుమోలు జాతీయ రహదారిపై ఢీకొట్టింది. ముందువెళ్తున్నఅచ్చంపాలెం కారు స్లో అవ్వడంతో వెనక వాహనం ఢీ కొట్టిందని దానిలో ఒకరికి గాయాలు అవటంతో మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో చేరారని సంఘటన స్థలాన్ని పరిశీలించిన కూచిపూడి ఎస్సై కేవన్ విశ్వనాథ్ తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగలమని వివరించారు.

మెన్ ఆఫ్ ప్లాటినం ఎంఎస్ ధోనీ సిగ్నేచర్ ఎడిషన్ విడుదల

విశాలాంధ్ర-విజయవాడ: ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ (పీజీఐ) ఇండియా అందించే మెన్ ఆఫ్ ప్లాటినం బ్రాండ్ ఈ పండుగ సీజన్‌లో ఎంఎస్ధోని సిగ్నేచర్ ఎడిషన్‌తో తిరిగి వచ్చింది. ఇది ఆధునిక ఐకాన్ శాశ్వత వారసత్వాన్ని ప్రతిబింబించే ఆభరణాల శ్రేణి. విలువైన ఆభరణాలలో స్వచ్ఛత అత్యున్నత ప్రమాణాలలో ఒకటైన 95శాతం స్వచ్ఛమైన ప్లాటినంతో రూపొందించబడింది. ఈ కలెక్షన్ నుండి ప్రతి కొనుగోలుతో, వినియోగదారులు జీవితంలో ఒక్కసారే లభించే అవకాశాన్ని గెలుచుకునే అవకాశం ఉంది - 2026 ప్రారంభంలో ముంబైలో జరగనున్న ధోనితో ఒక ప్రత్యేకమైన మీట్ అండ్ గ్రీట్ లో పాల్గొనే అవకాశం. ఈ యాక్టివేషన్ సెప్టెంబర్ 18 నుండి నవంబర్ 16, 2025 వరకు ఎంపిక చేసిన రిటైల్ స్టోర్‌లలో నడుస్తుంది.

ఒప్పో ఇండియా కొత్త ఎఫ్ 31 5జీ సిరీస్ విడుదల

విశాలాంధ్ర-విజయవాడ : ఒప్పో ఇండియా తన తాజా ఎఫ్31 5జీ సిరీస్ (ఎఫ్31 ప్రో ప్లస్, ఎఫ్31ప్రో, ఎఫ్31)ను ఆవిష్కరించింది. సిరీస్ భారతదేశం లోని వేడి, వర్షం, హడావిడి పరిస్థితులకే ప్రత్యేకంగా డిజైన్ చేయబడిరది. మన్నికలో కొత్త ప్రమాణం-360ళీ కవచం, ఎయిరోస్పేస్-గ్రేడ్ అల్యూమినియం ఫ్రేమ్, ఐపీ66/68/69 సర్టిఫికేషన్లతో నీరు, దుమ్ము, అధిక ఉష్ణోగ్రతలకు నిరోధకత దీని ప్రత్యేకత. పవర్‌ఫుల్ పనితీరు- స్నాప్‌డ్రాగన్ 7 జెన్ 3, డైమెన్సిటీ 7300 ఎనర్జీ, డైమెన్సిటీ 6300 ప్రాసెసర్లు, గరిష్టంగా 24జీబీ ర్యామ్, యూఎఫ్ఎస్ స్టోరేజ్ ఉంటుంది. దీర్ఘకాలిక శక్తి ఉంటుంది. 7,000 ఎంఏహెచ్ బ్యాటరీ, 80డబ్ల్యు సూపర్‌వూక్ ఫాస్ట్ చార్జింగ్, రివర్స్, బైపాస్ చార్జింగ్ ఉంటాయి.

డా।। కెకెఆర్ గౌతమ్ విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక శ్రీరాంపురంలోని రోటరీ భవనంలో ఈ నెల 3వ తేదీ నుండి 18వ తేదీ వరకు జరిగిన రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ నిర్వహించిన యువజనోత్సవాలలో పలు ప్రతిభా పోటీలలో డా।।కెకెఆర్ గౌతమ్ విద్యార్థులు వ్యాసరచన పోటిలలో పలు పతకాలు సాధించినట్లు స్కూల్ ప్రిన్సిపల్స్ ఎం.సత్యరామ్, పి.లక్ష్మీప్రసాద్, కె.జ్యోతి, ప్రశాంతిలు తెలిపారు. శుక్రవారం స్థానిక బైపాస్‌రోడ్డులోని డా।।కెకెఆర్ గౌతమ్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో వివిధ ప్రతిభా పోటీలలోని విజేతలను అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ పాఠశాల విద్యార్థులు 30 మంది బహుమతులు సాధించడం అభినందనీయమన్నారు.

వైఎస్సార్‌సీపీ నిరుపేదకు అండగా నిలిచిన కోదాటి నరసింహారావు

విశాలాంధ్ర - ఘంటసాల : మండల పరిధిలోని చిట్టూర్పు గ్రామ శివారు నేతగాని మాలపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నిరుపేద కార్యకర్త రెబ్బా రామచంద్రరావుకు ఖమ్మంకు చెందిన జగన్న అభిమాని, సోషల్ మీడియా యాక్టివిస్టు డాక్టర్ కోదాటి నరసింహారావు అండగా నిలిచారు. రెబ్బా రామచంద్రరావు 6 నెలల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో పేద కుటుంబం కావడంతో మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించారు.జీవనం కష్టతరంగా మారిన సమయంలో అండగా నిలిచిన వైఎస్సార్‌సీపీ సోషల్‌మీడియా యాక్టివిస్టు, జగనన్న అభిమాని డాక్టర్ కోదాటి నరసింహారావుకు రామచంద్రరావు, సతీమణి రాణి, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

సమగ్ర కులగణన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి : క్రాంతికుమార్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల జనగణన చేసి జనాభా దామాషా నిష్పత్తి ప్రకారం స్థానిక సంస్థ ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కుటమి ప్రభుత్వం వచ్చి 15 నెలలు అవుతున్న బీసీలకు ఇచ్చిన హామీలు ఇంకా నెరవేరలేదన్నారు. బీసీ లకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్క వాగ్దానం నిలబెట్టుకోలేదని, మీకు ఎందుకు ఈ అధికారం అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థలలో 34శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నామన్నారు. కాని బీసీ కుల గణన జరపకుండా 34శాతం ఏ విధంగా ఇస్తారని హెచ్చరించారు. బీసీ లకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏ ప్రభుత్వం వచ్చిన బీసీలకు రావలసిన హామీలు నెరవేర్చకుండా తూట్లు పొడుస్తున్నారని, దీనిపై పార్టీల్లో వున్న బీసీ ప్రజా ప్రతినిధులు ప్రశ్నించాలని లేకుంటే బీసీ ద్రోహులుగా మిగిలి పోతారని క్రాంతికుమార్ తెలియజేసారు.

తురకపాలెంలో నీరు సురక్షితమే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: తురకపాలెం నీటి పథకాలు నుండి సరఫరా చేస్తున్న తాగు నీరు, బోరు బావులు సురక్షితమే అని లాబ్ పరీక్షలలో తేలిందని గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కళ్యాణ చక్రవర్తి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తురకపాలెంలో ఆరు బోరు బావులు, 90 వేలు లీటర్లు, 40 వేలు లీటర్లు సామర్థ్యం గల రెండు తాగు నీటి పథకాలు ఉన్నాయన్నారు. 4.95 కిలో మీటర్ల మేర పైప్ లైన్లు వేసి నీటిని సరఫరా చేస్తున్నామని చెప్పారు. గ్రామంలో 10 చేతి పంపులు పనిచేస్తున్నాయని అన్నారు. వీటి నుండి 16 నమూనాలు సేకరించి వాటర్ టెస్టింగ్ లాబ్ కు రసాయన, బాక్టీరియా సంబంధిత విశ్లేషణకు పంపించామని తెలిపారు. లాబ్ నివేదికలు ప్రకారం అన్ని అంశాలు నిర్ణీత పరిమితిలోనే ఉన్నాయని, కోలి ఫామ్ బాక్టీరియా, ఇ-కోలి వంటి అంశాలు లేవని తేలిందని ఆయన వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ లాబ్ కూడా తమ లాబ్ లో చేసిన పరీక్షల మేరకు తాగు నీటి పథకాలు నుండి సరఫరా చేస్తున్న నీరు సురక్షితమే అని నిర్ధారించిందన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఈ నెల 6వ తేదీ నుండి తాగు నీటి సరఫరా చేయడం జరిగిందని వివరించారు.

తురకపాలెం బాధ్యులైన అధికారులు, ప్రజాప్రతినిధులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి శిక్షించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కలుషిత నీటిని సరఫరా చేసి తురకపాలెంలో 32 మందిని పొట్టన పెట్టుకున్న అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి శిక్షించాలని మాల మహానాడు నేత మల్లెల వెంకటరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాల మహానాడు రాష్ట్ర నాయకులు డాక్టర్ గోదా జాన్‌పాల్, వీసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ తదితరులతో కలిసి లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లెల వెంకటరావు మాట్లాడుతూ తురక పాలెం మరణాల విషయంలో కూటమి ప్రభుత్వం వాస్తవాలను వక్రీకరించి అసలు నిజాలను పక్కదారి పట్టిస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. చనిపోయిన వారిపైనే నిందలు వేసే దుస్థితికి ఈ ప్రభుత్వం దిగజారిపోయిందని, ఉద్దేశపూర్వకంగానే క్వారీ నీటిని సరఫరా చేశారని ఆరోపించారు. ఈ మరణాలపై కేంద్రమంత్రి ఒక మాట..వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఒక మాట మాట్లాడుతున్నారని, అసలు స్థానిక ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాటలు వింటే సభ్య సమాజం సిగ్గుతో తలదించుకుంటుందన్నారు. జరుగుతున్న వైద్య పరీక్షలకు సంబంధించి ఇప్పటి వరకు రిపోర్టును ఎందుకు వెలువరించలేదని ప్రశ్నించారు. తురకపాలెం ట్యాంకు ద్వారా కలుషిత నీరు సరఫరాకు కారణమైన స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే యాక్ట్ కింద మృతుల కుటుంబీకులకు ప్రభుత్వ ఉద్యోగం, పరిహారం, భూమి అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వచ్చే సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం జరుగుతుందని, ప్రజా, దళిత, గిరిజన సంఘాల కార్యకర్తలంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-దాచేపల్లి : గ్రామీణ మండలంలోని గామాలపాడులో పోలే సారమ్మ శుక్రవారం మృతి చెందారు. దాంతో మాజీ సర్పంచి సంకురాత్రి వీరయ్య, టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు శంకరశెట్టి జానకిరామయ్య తదితరులు వేర్వేరుగా వెళ్లి ఆమె మృతదేహాన్ని సందర్శించారు. చెరో రూ.5 వేల చొప్పున మట్టి ఖర్చుల కోసం కుటుంబ సభ్యులకు ఇచ్చారు.

మద్యం స్కామ్, ప్రాజెక్టులపై మాట్లాడలేకే జగన్ అసెంబ్లీకి రావడం లేదు: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: మద్యం కుంభకోణం, ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంపై సమాధానాలు లేకనే జగన్ అసెంబ్లీకి రావడం లేదని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఎద్దేవా చేశారు. వృథాగా సముద్రంలోకి పోయే నీటిని మళ్లించి ప్రతిఎకరాకు నీళ్లివ్వాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకుంటే దానిపై కూడా దుష్ప్రచారం చేస్తున్నారని, గతంలోనూ వాళ్లు ఇలా నే కేసీఆర్‌తో కుమ్మక్కై ప్రాజెక్టుల్ని అడ్డుకున్నారని మండిపడ్డారాయన. శుక్రవారం ఈ సందర్భంగా అసెంబ్లీలో మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయ జగన్ సభకు హాజరు కాకపోవడాన్ని తప్పుబట్టారు. అలానే అయిదేళ్ల వైకాపా పాలనలో సాగు నీటి ప్రాజెక్టులకు చేసిన నష్టాన్ని గణాంకాలతో సహా వివరించారు. 2014-19 మధ్య గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఇరిగేషన్‌పై 79వేల 742కోట్లు ఖర్చు చేశామన్నారు. ఆ అయిదేళ్లలో 7 లక్షల కోట్ల బడ్జెట్‌లో అధికభాగం సాగునీటి రంగానికి ఇచ్చామని 11.4శాతం ప్రాజెక్టుల మీద ఖర్చు చేసినట్లు తెలిపారు. వైకాపా పాలనలో 12లక్షల కోట్ల బడ్జెట్ పెట్టుకుని ప్రాజెక్టులకు 22వేల కోట్లు ఖర్చు పెట్టారన్నారు. అయిదేళ్ల బడ్జెట్‌లో కేవలం 1.9% ప్రాజెక్టులకు ఇవ్వడం బట్టే రైతులపై వారికి ఉన్న శ్రద్ధ, చిత్తశుద్ధి ఏమిటో తెలుసుకోవచ్చన్నారు. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వ లేదు. రైతులకు తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. ఆ దుస్థితి మార్చేలా ఎన్డీయే ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తోందని, ఇప్పటికే 34వేల 724కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. 5ఏళ్ల వైకాపా పాలనలో చేసిన దానికంటే కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నరలో చేసిన ఖర్చే ఎక్కువన్నారు. తెలుగుదేశం గత ప్రభుత్వంలో రాయలసీమ ప్రాజెక్టుల కోసం 12వేల 441 కోట్లు ఖర్చు చేస్తే జగన్ కేవలం 2 వేల కోట్లే ఖర్చు చేశారని, అది వారి అయిదేళ్ల బడ్జెట్‌లో 0.02శాతం అని చెప్పుకోవడానికి సిగ్గు ఉండాలన్నారు. కొన్ని ఆ బిల్లులు కూడా చెల్లించక పోతే ఈ ప్రభుత్వం వచ్చాక చెల్లించామన్నారు. అలాంటివారికి రాయలసీమ పేరెత్తడానికి అర్హత ఉందా అని ప్రశ్నించారు.

ప్రభుత్వ పాఠశాలలను రక్షించాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రపంచ బ్యాంకుతో చేసుకొన్న సాల్ట్ పథకం ఒప్పందం వల్ల నేడు ప్రభుత్వ విద్యారంగం బలహీన పడి ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయని, తక్షణమే ప్రభుత్వం సాల్ట్ పథకాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ కార్యాలయం వద్ద చెన్నుపాటి విగ్రహంకు నివాళులర్పించి ర్యాలీ ప్రారంభించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగ సంస్కరణలు చేస్తూ నాణ్యమైన విద్యార్థిని తయారు చేయడం, అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థిని తయారు చేయటం లక్ష్యంగా ప్రపంచ బ్యాంకు నుంచి రూ.1860 కోట్ల అప్పు తెచ్చుకుందని, ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీనపరచడమే ప్రధాన లక్ష్యంగా అప్పు ఉందని విమర్శించారు. దీన్ని రద్దు చేయాల్సిన నూతన తెలుగుదేశం ప్రభుత్వం యథాతథంగా దీన్ని కొనసాగిస్తూ ప్రభుత్వ పాఠశాలలను మరింత బలహీనపరుస్తుందని విమర్శించారు. సాల్ట్ పథకం వల్లే పాఠశాల పనిదినాల్లోనే ట్రైనింగ్ ఇస్తున్నారని, బోధనేతర కార్యక్రమాలను ఉపాధ్యాయులపై రుద్ది బలవంతం చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం బోధనేతర కార్యక్రమాల నుంచి ఉపాధ్యాయులకు విముక్తి కలిగించాలని, స్వేచ్ఛాయుత వాతావరణంలో బోధనకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులపై నిందలు మోపుతూ వారిపై ఒత్తిడి గురిచేసే విధానాలను ఉపసంహరించుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ హనుమంతరావు మాట్లాడుతూ 2023 జూలై నుంచి ఇవ్వాల్సిన 12వ పీఆర్సీకి చైర్మన్‌ను ఇంతవరకు నియమించలేదని, నాలుగు డీఏలు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ కుసుమకుమారి, ఎస్పీ మనోహర్ కుమార్, రాజశేఖర్ రావు, కళాధర్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, నాగమణి, దౌలా తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాలు నిర్మించటం అంటే అంటరాన్నితనాన్ని పాటించటమే: రాంప్రసాద్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దళితులకు ప్రత్యేక దేవాలయాలు నిర్మించటం అంటే అంటరాని తనాన్ని పాటించటమేనని ప్రముఖ హేతువాది, మానవవాది చింతా రాంప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దళిత వాడల్లో గుడులు కాదు బడులు కావాలని, మంచినీటి సదుపాయం, పిల్లలకు పౌష్టికాహారం కావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంచి వైద్యం అందించటంతో పాటు వారికి సామాజిక భద్రత కూడా కల్పించాలని కోరారు. దళితులది దేవుడి గుడి సమస్య కాదని, దళితులది స్వాభిమాన సమస్య అన్నారు. సామాజిక గౌరవానికి సంబంధిన సమస్య పరిష్కారం కావాలంటే అందరూ వెళ్లే గుడికే వెళ్లాలని, అందరూ పొందుతున్న సౌకర్యాలు పొందాలని తెలిపారు. సామాజిక సమానత్వంతో పాటు ఆర్థిక సమానత్వం కూడా ఉండాలని, వీటిని అందించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని చింతా రాంప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

మెడికల్ కాలేజీలను పప్పుబెల్లాల్లా అమ్ముకుంటున్న చంద్రబాబు

విశాలాంధ్ర-నరసరావుపేట : వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు తలపెట్టిన చలో మెడికల్ కాలేజీ కార్యక్రమం సందర్భంగా పిడుగురాళ్లలోని మెడికల్ కాలేజీకి వెళ్లేందుకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తలను కూటమి ప్రభుత్వము పోలీసులతో అరెస్టులు చేపించి అడ్డుకునేందుకు పాల్పడటం దారుణమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ గోపిరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రూ.2500 కోట్లు ఖర్చుపెట్టి ఐకానిక్ బ్రిడ్జి నిర్మిస్తున్న చంద్రబాబు నాయుడు కేవలం రూ.500 కోట్లు ఖర్చుపెట్టి ప్రభుత్వ మెడికల్ కళాశాలను ఎందుకు నిర్మించ లేడా అని ప్రశ్నించారు. కేవలం తన అనుచర గణానికి కోట్ల రూపాయలు దోచిపెడుతున్నారన్నారు. గత ఎన్నికల సందర్భంగా సంపద సృష్టిస్తావన్న నీవు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సృష్టించిన సంపదను ఎందుకు అమ్ముకుంటున్నావనీ అని సూటిగా ప్రశ్నించారు. మెడికల్ కళాశాలలను పప్పు బెల్లాలలాగా అమ్ముకుంటున్న నీవు ప్రజలకు ఏం మేలు చేస్తావని ప్రశ్నించారు. వైజాగ్‌లో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయబోతున్నారు అదేవిధంగా విజయవాడలో వందల కోట్ల రూపాయల ఆర్టీసీ స్థలాలను కేవలం రూపాయికి లీజుకు ఇస్తున్నారన్నారు. ఈ రాష్ట్రంలో 22 టూరిజం హోటల్స్‌ను ప్రైవేటీకరణ చేస్తున్నారని అదేవిధంగా ఆరోగ్యశ్రీ ఇన్సూరెన్స్ కంపెనీకి ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. ఎన్ని ఆస్తుల్ని ప్రైవేటీకరణ చేస్తావు ఈ రాష్ట్రాన్ని విధ్వంసం చేస్తున్నావు ఇది సుపరిపాలన అంటారా ఇది సుపరిపాలన కాదు విధ్వంస పాలన అని ఎద్దేవాచేశారు. ఈ రాష్ట్రంలో వనరులని ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పి కోట్లు దోచుకునే కార్యక్రమం చేస్తున్న ఈ ప్రభుత్వ దుర్మార్గపు కార్యక్రమాలను అడ్డుకుంటామని అన్నారు. కచ్చితంగా చలో మెడికల్ కాలేజీ కార్యక్రమాన్ని నిర్వహిస్తాం మా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తే అధికారంలోకి వచ్చిన వెంటనే మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఒప్పందాన్ని రద్దు చేస్తామని ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు.

జీజీహెచ్‌కు మరిన్ని నిధులు కేటాయించాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నిరుపేదల వైద్యానికి వరప్రదాయినిగా ఉన్న గుంటూరు ప్రభుత్వాస్పత్రి అభివృద్ధిపై అసెంబ్లీ సాక్షిగా గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ గళం వినిపించారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు ప్రభుత్వాస్పత్రి అభివృద్ధికి తీసుకున్న అభివృద్ధికి కార్యక్రమాలను వివరిస్తూనే.. జీజీహెచ్‌కు రోజురోజుకు పెరుగుతున్న రోగుల సంఖ్యను బట్టి మౌలిక వసతులు కల్పించాల్సిన విషయాన్ని ప్రస్తావించారు. జీజీహెచ్‌కు ఎన్టీఆర్ వైద్య సేవ నిధుల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని వెంటనే విడుదల చేయించాలని కోరారు. ప్రతి రోజు 3 నుంచి 4 వేల వరకు మంది ఔట్ పేషెంట్లు వస్తున్నారని, 1500 వరకు బెడ్లు ఉన్నాయని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ప్రభుత్వాస్పత్రులను అభివృద్ధి చేస్తున్నారని, ఈ క్రమంలో ప్రజలకు జీజీహెచ్‌పై నమ్మకం పెరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జీజీహెచ్ ప్రజలకు వరప్రదాయినిగా మారిందని, దాతలు కూడా ఉదార స్వభావంతో నిధులు అందిస్తున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో జీజీహెచ్‌కు మరిన్ని మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించాలని విన్నవించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ పేరిట ప్రైవేటు ఆస్పత్రులకు నిధులు ధారాదత్తం చేశారని విమర్శించారు. ఎమ్మెల్యే నసీర్ అడిగిన అంశాలపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సానుకూలంగా స్పందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఎన్టీఆర్ వైద్య సేవ కింద 13.42 మంది లబ్ధిపొందారని వెల్లడించారు.